
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శనివారం
18 జూలై 2026



## కౌకుంట్ల మండలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన కలెక్టర్

**కౌకుంట్ల, జూలై 17(జనంసాక్షి):** కౌకుంట్ల మండలంలోని పుట్టపల్లి, పేరూరు గ్రామాలలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల, అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశువైద్య కేంద్రాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా పుట్టపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు, ఒకటి నుంచి ఐదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యాస సామర్థ్యాన్ని పరిశీలించారు. బోర్డుపై రాసిన అక్షరాలను విద్యార్థులతో చదివించి వారి విద్యా ప్రమాణాలను తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యార్థుల హాజరు, గైర్హాజరు వివరాలు తెలుసుకోవడంతో పాటు ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. తదుపరి పుట్టపల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందిస్తున్నారా లేదా అనే విషయాన్ని పరిశీలించారు. అంగన్వాడి కేంద్రానికి హాజరవుతున్న గర్భిణుల సంఖ్య, వారికి అందుతున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం పేరూరు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, ల్యాబ్ సిబ్బంది వివ



రాలు, రోజువారీ పరీక్షల సంఖ్య, సిబ్బంది ఎంతమంది ఉన్నారు అనే విషయాలను వైద్య అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఓ గర్భిణితో మాట్లాడి ఆమె ఆరోగ్య పరిస్థితిని స్వయంగా తెలుసుకున్నారు.

అనంతరం పేరూరులోని పశువైద్య కేంద్రాన్ని తనిఖీ చేసి పశువులకు అవసరమైన మందులు, టీకాలు అందిస్తున్నారా లేదా పరిశీలించారు. పశువైద్య కేంద్రం కేంద్రం సమీపంలోని మురుగు కాలువ అపరిశుభ్రంగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్, వెంటనే కాలువను శుభ్రం చేసి ఫొటోలు పంపించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. పేరూరు అంగన్‌వాడీ 3 కేంద్రంలో తనిఖీ సందర్భంగా చిన్నారులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించిన కలెక్టర్, మెనూ ప్రకారం ఆహారం అందించకుండా కేవలం అన్నం, నీళ్లచారు మాత్రమే ఇవ్వడాన్ని తీవ్రం



గా తప్పుబట్టారు. అలాగే కేంద్రంలో పరిశుభ్రత లోపాలను గుర్తించి సంబంధిత అంగన్‌వాడీ టీచర్, ఆయాపై విధుల పట్ల నిర్లక్ష్య వైఖరికి షోకాజ్ నోటీసులు జారీ కి ఆదేశించడంతో జిల్లా సంక్షేమ అధికారి షోకాజ్ నోటీస్‌లు జారీ చేశారు

చివరిగా పేరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సమీపంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించిన కలెక్టర్, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని సూచించారు. సమీపంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో అక్షయపాత్ర ద్వారా అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని కూడా పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని,మండల అధికారులు ఉన్నారు.

## నేడు చేగుంటకు మంత్రి వివేక్ రాక



**మెదక్ బ్యూరో, జూలై 17 (జనంసాక్షి):** మెదక్ జిల్లాలోని చేగుంట మండల కేంద్రంలో శనివారంఎ ఉదయం 9 గంటల 15 నిమిషాలకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే రైతులకు ఎల్నినోపై అవగాహన కార్యక్రమానికి, చేగుంట జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు స్కూల్ కిట్టు అందించే కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు, కార్మిక, ఉపాధి, గనుల, పారిశ్రామిక, భూగర్భ వనరుల శాఖ మరియు మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి రానున్నారని, అధికారులు సమన్వయంతో మంత్రి పర్యటనకు ఏర్పాట్లు పూర్తి చేయాలని శుక్రవారం జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో ఆదేశించారు.

## పోలీస్ జాగిలాల నూతన భవనాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ జి పాటిల్

- **పోలీసు వ్యవస్థలో జాగిలాల పాత్ర కీలకం**

**నాగర్ కర్నూల్, జూలై 17 (జనంసాక్షి):**



నాగర్ కర్నూల్ జిల్లా పాత పోలీస్ హెడ్ క్వార్టర్స్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన పోలీస్ జాగిలాల (డాగ్ స్క్వాడ్) భవనాన్ని శుక్రవారం జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ డాక్టర్. సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ప్రారంభించారు. అన్ని అత్యాధునిక వసతులతో ఈ నూతన కేంద్రాన్ని నిర్మించారు, రిబ్బన్ కట్ చేసి నూతన భవనాన్ని ప్రారంభించిన అనంతరం, ఎస్పీ కార్యాలయ ప్రాంగణాన్ని పరిశీలించారు.

మిగతా 7లో..

## పక్కగా భూముల రీసర్వే

- **జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**



**అల్లాదుర్గం, జూలై 17 (జనంసాక్షి):** పక్కగా భూముల రీసర్వే చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు. మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని వెంకటేశ్వర ఆలయం వద్ద నిర్వహించిన భూముల రీసర్వే గ్రామ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. భూ సమస్యలు తలెత్తకుండా, ప్రతి రైతుకు భూ హక్కులు కల్పించేలా భూమి రీ సర్వే చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అన్నారు. రైతులకు భూ వివాదాలు లేకుండా చేసి , ప్రతి భూ కమతానికి భూధార్ అందిస్తామన్నారు. పక్కగా భూ రీసర్వే చేసి హద్దులను నిర్ణయించేందుకే ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏడి ల్యాండ్ సర్వే కిషన్ , ఎంపిడిఓ వేద ప్రకాష్ రెడ్డి,స్థానిక తహసిల్దార్ మల్లయ్య , రెవెన్యూ అధికారులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## జూలై 31లోగా రేషన్ కార్డుదారులందరూ ఈ-కేవైసీ పూర్తి చేయాలి

- **జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద్**



**మెదక్ బ్యూరో, జూలై 17 (జనంసాక్షి):** జిల్లాలోని అర్హులైన రేషన్ కార్డుదారులందరూ ఈ నెల 31వ తేదీలోగా ఈ-కేవైసీ ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని జిల్లా పౌర సరఫరాల అధికారి నిత్యానంద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పౌర సరఫరాల కమిషనర్ ఆదేశాల మేరకు భారత ప్రభుత్వానికి ఈ-కేవైసీ వివరాలను నవీకరించాల్సి ఉన్నందున జిల్లాలో ఈ ప్రక్రియను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టినట్లు పేర్కొన్నారు. అందువల్ల అర్హులైన ప్రతి రేషన్ కార్డుదారుడు నిర్ణీత గడువులోపు ఈ-కేవైసీ పూర్తి చేయాలని కోరారు. జిల్లాలోని అన్ని రేషన్ దుకాణాల నిర్వాహకులు తమ పరిధిలోని లబ్ధిదారులతో పాటు పోర్టబిలిటీ విధానం ద్వారా రేషన్ పొందుతున్న లబ్ధిదారుల ఈ-కేవైసీని కూడా తప్పనిసరిగా పూర్తి చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఇంకా ఈ-కేవైసీ పూర్తి చేయని అర్హులైన రేషన్ కార్డుదారులు తమ సమీప రేషన్ దుకాణాన్ని సందర్శించి ఈ నెల 31వ తేదీలోగా ప్రక్రియను పూర్తి చేసుకోవాలని జిల్లా పౌర సరఫరాల అధికారి నిత్యానంద్ విజ్ఞప్తి చేశారు.

## మిషన్ భగీరథ కేంద్రంపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- **వేసవిలోనూ తాగునీటి సరఫరాకు ముందస్తు ప్రణాళిక..**
- **460 గ్రామాలకు నాణ్యమైన నీరు అందించాలని ఆదేశం**

**కల్వకుర్తి,జూలై 17,(జనంసాక్షి):** ప్రజలకు నాణ్యమైన తాగునీటిని నిరంతరాయంగా అందించడం ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యమని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ అన్నారు.శుక్రవారం కల్వకుర్తిలోని మిషన్ భగీరథ 60 ఎంఎల్‌డీ త్రాగునీటి శుద్ధి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన,రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే సమగ్ర కార్యాచరణతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు.ప్లాంట్‌లో ముడి నీటి స్వీకరణ నుంచి శుద్ధి చేసి గ్రామాలకు పంపిణీ చేసే వరకు జరుగుతున్న ప్రక్రియలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. కోగ్యులేషన్,ఫ్లోక్యులేషన్, సెడిమెంటేషన్, ఫిల్టరేషన్, క్లోరినేషన్ విధానాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఫిల్టర్ హౌస్, పంపింగ్ వ్యవస్థ, విద్యుత్ అంతరాయం ఏర్పడినప్పుడు తీసుకునే ప్రత్యామ్నాయ చర్యలు, రసాయనాల వినియోగం, నీటి నాణ్యత పరీక్షలపై సమీక్ష నిర్వహించారు.ప్రతిరోజూ ప్లాంట్‌కు వచ్చే ముడి నీటి పరిమాణం, శుద్ధి చేసి సరఫరా చేస్తున్న నీటి పరిమాణం, గ్రామాల వారీగా పంపిణీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అందించే నీరు ప్రభుత్వ ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా నాణ్యత పరీక్షలు నిరంతరం నిర్వహించాలని సూచించారు.కల్వకుర్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి ప్రతిరోజూ నాణ్యమైన తాగునీరు అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.పంపింగ్ వ్యవస్థ,నిల్వ రిజర్వాయర్లు, పైప్‌లైన్లు,శుద్ధి కేంద్రాల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండొద్దన్నారు. చిన్న సాంకేతిక లోపాలను కూడా వెంటనే గుర్తించి పరిష్కరించాలని సూచించారు.ఎల్‌నినో ప్రభావంతో ఆశించిన స్థాయిలో వర్షాలు లేక భూగర్భ జలమట్టాలు తగ్గుతున్న నేపథ్యంలో గ్రామీణ ప్రజలు ప్రధానంగా మిషన్ భగీరథ నీటిపైనే ఆధారపడుతున్నారని పేర్కొన్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వేసవి వరకు ఎలాంటి తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు.పైప్‌లైన్ లీకేజీలను వెంటనే మరమ్మతు చేయాలని, మోటార్లు,పంపులు,ఫిల్టర్ యూనిట్లను





ఎప్పటికప్పుడు నిర్వహించాలని సూచించారు. అవసరమైన రసాయనాల నిల్వలు అందుబాటులో ఉంచడంతో పాటు శుద్ధి ప్రక్రియలో రాజీ పడొద్దని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుధాకర్ సింగ్ ప్లాంట్ పనితీరును వివరించారు. కల్వకుర్తి, అచ్చంపేట, జడ్చర్లతో పాటు రంగారెడ్డి జిల్లాలోని పలు మండలాలకు చెందిన మొత్తం 460 గ్రామాలకు ఈ కేంద్రం ద్వారా ప్రతిరోజూ శుద్ధి చేసిన తాగునీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.అనంతరం కలెక్టర్ ప్రయోగశాలను సందర్శించి నీటి నాణ్యత పరీక్షల విధానాన్ని పరిశీలించారు. క్లోరిన్ శాతం, టర్బిడిటీ, పీహెచ్ విలువలు తదితర ప్రమాణాలను క్రమం తప్పకుండా పరీక్షించాలని ఆదేశించారు. శుద్ధి కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సూచించారు.తనిఖీలో మిషన్ భగీరథ ఈఈ సుధాకర్ సింగ్,కల్వకుర్తి మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల, ఆర్డీవో జనార్దన్ రెడ్డి, తహసీల్దార్ ఇబ్రహీం, డీఈఈ మహిపాల్, మున్సిపల్ కమిషనర్ అహ్మద్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పంటల సంరక్షణకు శాస్త్రీయ యాజమాన్య పద్ధతులు పాటించాలి

• జిల్లా వ్యవసాయశాఖ అధికారి శివప్రసాద్

సంగారెడ్డి బ్యూరో, జూలై 17 (జనంసాక్షి): జిల్లాలో నెలకొన్న వర్షాభావం, తేమ కొరత పరిస్థితుల్లో రైతులు పంటలను రక్షించేందుకు శాస్త్రీయ వ్యవసాయ యాజమాన్య పద్ధతులను తప్పనిసరిగా అనుసరించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్ సూచించారు. రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు అందించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో ఉన్నారని తెలిపారు. పొలాల్లో కలుపు మొక్కలను తొలగించి, మల్చింగ్ పద్ధతిని అమలు చేయడం ద్వారా నేలలో తేమను ఎక్కువకాలం నిల్వ ఉంచవచ్చని ఆయన తెలిపారు. వరి, మొక్కజొన్న, పత్తి వంటి పంటల్లో ఎండిన గడ్డి, పంట అవశేషాలను మొక్కల మధ్య పరచడం వల్ల నీటి ఆవిరీకరణ తగ్గి పంటలకు ప్రయోజనం కలుగుతుందని వివరించారు. అవకాశం ఉన్న రైతులు రక్షణాత్మక నీటిపారుదల (లైఫ్-సేవింగ్ ఇరిగేషన్) ద్వారా పరిమిత నీటిని అందించి పంటలను ఎండబారకుండా కాపాడాలని సూచించారు. అలాగే వరుసల మధ్య అంతరకృషి చేపట్టడం వల్ల నేల గట్టిపడకుండా ఉండి తేమ నిల్వకు దోహదపడుతుందని పేర్కొన్నారు. తేమ ఒత్తిడి కారణంగా పంటల ఎదుగుదల మందగించిన పరిస్థితుల్లో వ్యవసాయ అధికారుల సూచనల మేరకు 2 శాతం యూరియా ద్రావణం లేదా 1 శాతం పొటాషియం నైట్రేట్ (కేఎన్‌ఓ3) ద్రావణాన్ని ఆకులపై పిచికారీ చేయడం ద్వారా పంటలకు ఉపశమనం కలిగించవచ్చని తెలిపారు. పొలాల్లో లభించే నీటిని, వర్షపు నీటిని వ్యవసాయ కుంటలు, చెక్‌బండ్లు లేదా ఇతర నీటి నిల్వ వనరుల్లో నిల్వ చేసుకుని అవసరమైన సమయంలో వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో కొత్తగా వరిసాగు ప్రారంభించడం లేదా వరి నారును నాటడం సాధ్యమైనంత వరకు నివారించాలని తెలిపారు. నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో జొన్న, సజ్జ, రాగులు, పెసలు, మినుములు, కంది, వేరుశనగ వంటి తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని కోరారు.పశువులకు పచ్చిమేత కొరత ఏర్పడకుండా పంట అవశేషాలు, పచ్చిమేతను ముందుగానే సంరక్షించి నిల్వ ఉంచాలని సూచించారు. దీంతో పశుసంపదను కూడా రక్షించుకోవచ్చన్నారు. రైతులు ఆందోళన చెందకుండా తమ సమీప వ్యవసాయ విస్తరణ అధికారి లేదా మండల వ్యవసాయ అధికారులను సంప్రదించి శాస్త్రీయ సూచనలు, సలహాలు పాటించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్ విజ్ఞప్తి చేశారు. పంటల సంరక్షణకు అవసరమైన అన్ని విధాల సాంకేతిక సహాయ సహకారాలు అందించేందుకు వ్యవసాయ శాఖ సిద్ధంగా ఉందని తెలిపారు.

## రేషన్‌కార్డు లబ్ధిదారులందరూ జూలై 31, 2026 లోపు ఈ-కేవైసీ పూర్తిచేయాలి

• జిల్లా పౌర సరఫరాల అధికారి నిత్యానంద్



మెదక్, జూలై 17 (జనంసాక్షి): పౌర సరఫరాల కమిషనర్ (సీసీఎస్) ఆదేశాల మేరకు జిల్లాలోని అర్హులైన రేషన్ కార్డుదారులందరూ ఈ-కేవైసీ (ఈ కేవైసీ)ను ఈ నెలాఖరు (జూలై 31)లోగా తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని భారత ప్రభుత్వానికి (జీఓఎల్) ఈ-కేవైసీ వివరాలను నవీకరించాల్సి ఉన్నందున జిల్లాలో ఈ ప్రక్రియను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టినట్లు తెలిపారు.

జిల్లాలోని అన్ని రేషన్‌షాప్ డీలర్లు తమ పరిధిలోని లబ్ధిదారులతో పాటు పోర్టబిలిటీ (వన్ నేషనల్ వన్ రేషన్ కార్డ్) ద్వారా రేషన్ పొందుతున్న లబ్ధిదారుల ఈ-కేవైసీని కూడా తప్పనిసరిగా పూర్తి చేయాలని ఆదేశించారు. మెదక్ జిల్లాలో అన్ని రేషన్‌షాప్ డీలర్లు ప్రతిరోజూ నిరంతరాయంగా రేషన్ దుకాణాలను తెరిచి ఉంచి, అర్హులైన లబ్ధిదారులందరికీ, అలాగే పోర్టబిలిటీ ద్వారా రేషన్ పొందుతున్న లబ్ధిదారులకు కూడా ఈ-కేవైసీ నిర్వహించి, జూలై 31వ తేదీలోగా 100 శాతం ఈ-కేవైసీ పూర్తి చేయాలని ఆయన సూచించారు. త్వరలో కమిషనర్ జిల్లాల వారీగా ఈ-కేవైసీ పురోగతిని సమీక్షించనున్నందున, అర్హులైన రేషన్ కార్డుదారులు తమ సమీప రేషన్ దుకాణాన్ని సందర్శించి జూలై 31వ తేదీలోగా ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని కోరారు.

## దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన నూతన ఎస్‌హెచ్‌వోలు



అమీన్పూర్, జూలై 17 (జనంసాక్షి): బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అమీన్పూర్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ప్రవీణ్ రెడ్డి, రామచంద్రపురం స్టేషన్ హౌస్ ఆఫీసర్ లాలూ నాయక్ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు వేద ఆశీర్వాదం అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ సుధాకర్ యాదవ్ వారిని ఘనంగా సత్కరించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొని నూతన ఎస్‌హెచ్‌వోలకు శుభాకాంక్షలు తెలిపారు.

## పాఠశాల అభివృద్ధికి కృషి



ఇటిక్యాల, జూలై 16 (జనంసాక్షి): తరగతి గదిలో విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయులకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తనవంతుగా కృషి చేస్తానని పాఠశాల హెచ్‌ఎం కాంతయ్య అన్నారు. మండలంలోని చాగాపురం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల సౌకర్యార్థం రూ.40 విలువ గల ఆరు బీరువాలను ఎంఈఓ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పాఠశాలకు అందజేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అవసరమయ్యే బోధన సామాగ్రి, ఫ్లాష్ కార్డ్స్, ఛార్ట్స్, టిఎల్ఎం సామాగ్రిని భద్రపరచుకునేందుకు బీరువాలు ఉపయోగపడతాయన్నారు. పాఠశాల అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి కాంగ్రెస్ అండగా ఉంటుందని డా. ఉజ్వల్ రెడ్డి భరోసా



మొగుడంపల్లి, జూలై 17(జనంసాక్షి): మొగుడంపల్లి మండలంలోని చున్నంబట్టి తాండ సర్పంచ్ కె. గోవింద్ రాథోడ్ గారి మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా.సిద్ధం ఉజ్వల్ రెడ్డి గారు శుక్రవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన దివంగత ఆత్మకు నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని, కాంగ్రెస్ పార్టీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ రెడ్డి, మాజీ ఎంపీపీ గుండా రెడ్డి, సీడీసీ డైరెక్టర్ చందర్, గౌసాబాద్ తాండ సర్పంచ్ నారాయణ్ చౌహాన్, సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ లచ్చిరాం, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి శుక్రవారం ఫ్రైడే,డ్రైడేను నిర్వహించాలి

• జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య



మాసాయిపేట, జూలై 17(జనంసాక్షి): జిల్లాలోని ప్రతి పంచాయతీలో ప్లాస్టిక్ వస్తువుల నియంత్రణకు అధికారులు పాలకవర్గ సభ్యులు కృషి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య తెలిపారు. శుక్రవారం మాసాయిపేట మండల సమగ్ర అభివృద్ధి ప్రణాళిక పై సర్పంచులు ఆయా శాఖ అధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో డిపిఓ పాల్గొని మాట్లాడారు.వర్షాకాలం సీజన్ ప్రారంభమైనందున ప్రతి పంచాయతీలో ప్రతి శుక్రవారం ఫ్రైడే, డ్రైడే నిర్వహించి పారిశుద్ధ నిర్మూలన పనులను చేపట్టాలని సూచించారు. అలాగే ప్రభుత్వం సూచించిన ఆదేశాల మేరకు చెత్తసేకరణలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రకారం చెత్తను ఘన, ద్రవ పదార్థాలను నాలుగు రకాలుగా సేకరించాలని సూచించారు. గ్రామపంచాయతీలో అవసరపడే పనుల వివరాలను మూడు సంవత్సరాల అభివృద్ధి ప్రణాళికలను తయారుచేసి తమకు నివేదికలు అందజేయాలని సూచించారు. సమావేశంలో తూప్రాన్ డివిజిఓ సాయిబాబా మాసాయిపేట తహసిల్దార్ జ్ఞాన జ్యోతి ఎంపీడీవో విగ్నేశ్వర్ ఎంపీవో నరేష్ గ్రామ సర్పంచ్ పుష్పారెడ్డి ఆయా గ్రామాల సర్పంచులు అధికారులు పాల్గొన్నారు.

## అమీన్పూర్ ఎస్‌హెచ్‌ఓగా ప్రవీణ్ రెడ్డి



అమీన్పూర్, జూలై 17 (జనంసాక్షి): అమీన్పూర్ నూతన ఎస్‌హెచ్‌ఓగా ప్రవీణ్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన నరేష్ జోనల్ ఆఫీస్‌కు అటాచ్మెంట్లో వెళ్లారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ శాంతిభద్రతలు కాపాడడంలో ముందు ఉంటానన్నారు. అందరికీ సమాన న్యాయం చేసేందుకు పని చేస్తామని చెప్పారు.

## పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి పరిశుభ్రత కిట్ల పంపిణీ

• సర్పంచ్ బిగుళ్ల మోహన్



బెజ్జంకి,జూలై 17,(జనంసాక్షి): మండలంలోని కల్లేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం గ్రామంలో పరిశుభ్రత సేవలు అందిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పరిశుభ్రత (శానిటేషన్) కిట్లను గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బిగుళ్ల మోహన్ మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకమైందని అన్నారు.ఎండ,వానలను లెక్కచేయకుండా గ్రామ ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు వారు నిరంతరం సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శశి వినీత్ గౌడ్,గ్రామపంచాయతీ కార్యదర్శి రాకేష్,వార్డు సభ్యుడు మిథున్, కారోబార్ స్వామి, ప్రేమ్, చంద్రయ్య, బిక్షపతి, రేణుక, మౌరక్క పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న డిఎలు విడుదల చేయాలి

• పిఆర్సి వెంటనే ప్రకటించాలి

తూప్రాన్, జూలై 17(జనంసాక్షి): తూప్రాన్ మండలంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం టిపియూఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి దుభాషి భాస్కర్ పాల్గొని వివిధ పాఠశాలల్లో సభ్యత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సిన 6 డిఎలను పిఆర్సిని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. 2003 డీఎస్సీ వారికి పాతపెన్షన్, ఎంప్లాయిమెంట్ హెల్త్ స్కీం అమలు పై విధివిధానాలు ప్రకటించాలని పెండింగ్‌లో ఉన్న బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంల టిపియూఎస్ తూప్రాన్ మండల అధ్యక్షులు సంతోష్ మెదక్ జిల్లా నాయకులు చక్రవర్తి గారు కోల వేణు తదితరులు పాల్గొన్నారు

## నాగర్‌కర్నూల్‌లో డబుల్ బెడ్‌రూమ్ గృహాల పరిశీలన

• హౌసింగ్ ఏఈ గోపాల్ నాయక్, మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర



నాగర్ కర్నూల్, జూలై 17 (జనంసాక్షి): నాగర్‌కర్నూల్‌లో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ గృహాలను హౌసింగ్ ఏఈ గోపాల్ నాయక్, మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కుమార్ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా గృహాల నిర్మాణ నాణ్యత, మౌలిక వసతులు, పెండింగ్ పనులను క్షుణ్ణంగా పరిశీలించి, మిగిలిన పనులను వేగంగా పూర్తి చేసి లబ్ధిదారులకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బాదం రమేష్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి

- సంగారెడ్డి జిల్లా బిజెపి ఓబిసి మోర్చా అధ్యక్షుడు కోణం విఠల్




**పెద్ద శంకరంపేట, జూలై 17 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని సంగారెడ్డి జిల్లా బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కోణం విఠల్ పేర్కొన్నారు. శుక్రవారం పెద్ద శంకరంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. విద్యార్థులకు ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న 11 వేల కోట్ల రూపాయల ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయంబర్స్మెంట్ రాక పోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. ప్రభుత్వం వెంటనే విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్మెంట్ డబ్బులు విడుదల చేయాలని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో పెద్దశంకరపేట మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్,బిజెవైఎం అధ్యక్షుడు బుగుడాల కృష్ణ పాల్గొన్నారు.

# వర్షాల కోసం
# కొల్చారం మస్జిద్‌లో ప్రత్యేక ప్రార్థనలు



**కొల్చారం, జూలై 17 (జనంసాక్షి):** వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు సుభిక్షంగా పండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ కొల్చారం మస్జిద్‌లో ముస్లిం సోదరులు ప్రత్యేక సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. వక్ఫ్‌బోర్డు ఆదేశాల మేరకు శుక్రవారం ప్రార్థనల అనంతరం మస్జిద్‌లో వర్షాల కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మస్జిద్ ఇమామ్ గులాంగౌస్ ఖాదిరి మాట్లాడుతూ.. అల్లాహ్ కృపతో వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండి రైతులు, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సమీర్, మున్ను తదితరులు పాల్గొన్నారు

# వనదుర్గమ్మ సన్నిధిలో ఎమ్మెల్యే



**పాపన్నపేట, జూలై 17 (జనంసాక్షి):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం. శుక్రవారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ రాజగోపురం వద్దకు ఎమ్మెల్యే చేరుకోగానే ఆలయ అర్చకులు,సిబ్బంది స్వాగతం పలికారు. గర్భగుడిలో అమ్మవారికీ ప్రత్యేక పూజలు చేసి వారికీ తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## పేదోడికి బాసటగా
# ముఖ్యమంత్రి సహాయ నిధి



**కొత్తపల్లి జూలై 17 (జనంసాక్షి):** పేదవాడికి అండగా నిలిచిన రాష్ట్ర ముఖ్యమంత్రి నేడు ఆరోగ్యంతో ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ పండు కింద ఆర్థికసహాయాన్ని అందిస్తూ దానిలో భాగంగా కొత్తపల్లి మండలంలోని మన్నాపూర్ గ్రామంకు చెందినవి కవిత భర్త వి.పరుశురాంకు 51500 రూపాయలు మంజూరు చేయడం జరిగింది. ఈ చెక్కును గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, కొత్తపల్లి సర్పంచ్ చెన్నప్ప, మాజీ సర్పంచ్ దామోదర్ రెడ్డి, మరియు కాంగ్రెస్ నాయకులు అందజేయడం జరిగింది.

# నర్సారెడ్డి చేసిన అవినీతి వల్ల కాంగ్రెస్‌కు దూరమవుతున్న ప్రజలు

- బైక్ ర్యాలీని అడ్డుకున్న పోలీసులు



**తూప్రాన్, జూలై 17(జనంసాక్షి):** మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి డబ్బులు లేనిదే ఏ పని చేయడని దీనివల్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలో ప్రజలు దూరమవుతున్నారని నీ వలన పార్టీకి నష్టమే తప్ప ఏ లాంటి లాభం లేదని నీవు చేసిన అవినీతిపై నిరూపించడానికి ఎప్పుడు సిద్ధమని జిల్లా కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర మాజీ సర్పంచ్ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల మహిపాల్ రెడ్డి తెలిపారు. తూప్రాన్ గెస్ట్‌హౌస్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండల కాంగ్రెస్ కమిటీల పై మీనాక్షి నటరాజ్‌కు ఫిర్యాదు చేయగా డిసిసి అధ్యక్షులు వేసిన కమిటీ అసలైన కమిటీ అని వారి ఆధ్వర్యంలో నడుచుకోవాలి ఆమె సూచించారని అన్నారు. కాంగ్రెస్ మండల కమిటీలు వేసిన సందర్భంగా అధిష్టానం నిర్ణయించిన కమిటీ నిజమైన కమిటీ గా ఖరారయిన నేపథ్యంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మహిపాల్ రెడ్డి నేతృత్వంలో తూప్రాన్ టోల్ ప్లాజా వద్ద ఉన్న గెస్ట్ హౌస్ నుండి నాచారం టెంపుల్ వరకు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి తీరుకు నిరసనగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించే ఈ క్రమంలో తూప్రాన్ సిఐ వెంకట్ రాజు గౌడ్ ఎస్సై గంగరాజు సిబ్బందితో అడ్డుకొని గెస్ట్ హౌస్ వద్ద నిలిపివేశారు. రాష్ట్ర నాయకులు మహిపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ మేము కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవ అంత ఇంత కాదని నిజంగా మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి గత ఎన్నికల్లో పోటీ చేస్తే ఎన్ని ఓట్లు వచ్చాయని నిలదీశారు. సాధారణ మనిషి ఎమ్మెల్యేగా పోటీ చేసిన అంతే ఓట్లు పడ తాయని ఎద్దేవ చేశారు. గడిచిన ఎంపీ ఎన్నికలలో మేమంతా సమిష్టిగా కష్టపడి ప్రచారం నిర్వహిస్తే 65 వేల పై చిలుకూ ఓట్లు రావడం జరిగింది. నీ వలన కాంగ్రెస్ పార్టీ ఎంపీ ఎలక్షన్‌లో నష్టం తప్ప పార్టీ పుంజుకోలేదని వారు అన్నారు. తూముకుంట నర్సారెడ్డి హరీష్‌రావు కోవర్టు అని ఆయన కనుసన్నలలోని సిద్దిపేట నుండి పాదయాత్ర చేశారని ఇది అందరికి తెలుసు అని అన్నారు. ఆయన ఎప్పుడు ఎక్కడ ఏమేమి చేసింది తనకు తెలుసు అని నిరూపించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. రాబోయే ఎంఎల్ఏ ఎన్నికలలో కాంగ్రెస్ అధిష్టానం ఎవ్వరికీ టిక్కెట్ ఇచ్చిన వారికి మేమంతా కష్టపడి పనిచేసి తప్పక గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం గెస్ట్‌హౌస్ నుండి తూప్రాన్ లింగారెడ్డి గార్డెన్ వరకు పాదయాత్రగా వచ్చారు. మాజీ మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, మాట్లాడుతూ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని 70 లక్షల కు అమ్ముకున్నాడని ప్రతి పనికి డబ్బులు తీసుకున్నారని మేము నిరూపించడానికి సిద్ధమేనని అన్నారు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని భ్రష్టు పట్టించింది నర్సారెడ్డి అని అన్నారు తూప్రాన్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు గరిగే నర్సింగరావు, మనోహరాబాద్ మండల అధ్యక్షులు మల్లారెడ్డి, నాయకులు సత్య నారాయణ, సిహెచ్ వెంకట్ రెడ్డి, జావేద్ పాష, శశిభూషణ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఎండి. అప్సర్, చిట్టిమిల్ల అనిల్ కుమార్, ఉమర్, అబ్బారి బాలేష్, పాలాట రమేష్, శంకర్ యాదవ్, అజర్, సర్పంచ్ నాగరాజుగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బెల్టు షాపులను రద్దు చేయాలని కౌన్సిలర్ గీతాంజలి ఆధ్వర్యంలో నిరసన

- సంతకాల సేకరణ అధికారులకు వినతి



**చేర్యాల, జూలై 17 (జనంసాక్షి):** చేర్యాల మున్సిపల్ పరిధిలోని 2వ వార్డులో బెల్టు షాపులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం స్థానిక కౌన్సిలర్ గీతాంజలి ఆధ్వర్యంలో పట్టణంలోని పెద్దమ్మ గడ్డ రావిచెట్టు చౌరస్తా వద్ద వార్డు ప్రజలతో కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ గీతాంజలి మాట్లాడుతూ బెల్టుషాపుల వల్ల 24 గంటలు విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయన్నారు. వీటి వల్ల యువకులు, ప్రజలు మద్యానికి బానిసలై డబ్బులు పోగొట్టుకుంటూ, ప్రాణాలను సైతం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని, ఇలాంటి పరిస్థితులను అరికట్టాలంటే బెల్టు షాపులను వెంటనే బంద్ చేయాలని డిమాండ్ చేశారు. సుమారు 200 మందితో సంతకాలు సేకరించి అనంతరం చేర్యాల పట్టణ అబ్కారీ సీఐకి, మున్సిపల్ కమిషనర్‌కు, చేర్యాల పోలీస్ శాఖకు వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చెవిటి లింగం, చందా అనిల్ కుమార్, కాటం మహేష్, చిన్న మహేష్, కమలపురం రాజశేఖర్, ఆకుల అంజయ్య, వలిమే భాను, బుడిగే భాను వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# తీగలకుంటపల్లి గ్రామంలో స్టీల్ బ్యాంక్ వార్షికోత్సవ వేడుకలు



**కోహెడ, జూలై 17 (జనంసాక్షి):** మండలంలోని తీగలకుంటపల్లి గ్రామంలో శుక్రవారం హుస్నాబాద్ ఎం ఎల్ ఏ, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి, హుస్నాబాద్ పొన్నం ప్రభాకర్ అందజేసిన స్టీల్ బ్యాంక్ విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. డ్వాక్రా గ్రూపు మహిళలు పాల్గొని మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. స్టీల్ బ్యాంకు ద్వారా ప్రయోజనాలను వివో అధ్యక్షురాలు కొమ్మిడి శారద, సీఏ శనిగరం పద్మ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్టీల్ బ్యాంకు ద్వారా అందుతున్న ప్రయోజనాలను అలాగే ఆరోగ్య పరిరక్షణ స్టీల్ ఏ విధంగా ఉపయోగపడుతుందో వారు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మ్యాకల స్వర్ణలత ,పంచాయతి కార్యదర్శి శారద రాథోడ్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బస్వరాజు శంకర్, గ్రామశాఖ అధ్యక్షులు కోతి ఉదయభాస్కర్, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు సనత్ రెడ్డి,వార్డ్ మెంబర్ నక్క పరమేశ్వర్ రెడ్డి, నాయకులు ఇట్టిరెడ్డి నర్సింహ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి,బస్వరాజు బాలయ్య,రామచద్రం,షరీఫ్,రఫిక్, గ్రామ మహిళలు ఇట్టిరెడ్డి వాణి,రేవోజు సరోజన,వరలక్ష్మి మహ్మద్ తస్లీమ్, వట్టిపల్లి స్రవంతి ,శిరీష పెరుగు మానస డ్వాక్రా గ్రూపు మహిళా సంఘ నాయకురాళ్లు పాల్గొన్నారు.

# గ్రామాల సమగ్ర అభివృద్ధి పనుల ప్రణాళికలు రూపొందించాలి

- ఎంపీడీవో క్రాంతి కుమార్



**పెద్ద శంకరంపేట, జూలై 17 (జనంసాక్షి):** గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధి ప్రణాళికలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కలిసి రూపొందించాలని పెద్ద శంకరంపేట మండల ఎంపీడీవో క్రాంతి కుమార్ అన్నారు. శుక్రవారం పెద్ద శంకరంపేట లోని రైతు వేదికలో ఆయా గ్రామాల సర్పంచులు వార్డు సభ్యులు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు అమలుపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ప్రతి ఇంటి నుండి నాలుగు రకాల చెత్తను వేరు చేసి స్వీకరించడం గ్రామాల్లో పరిశుభ్రతను కాపాడడం ప్రజల్లో అవగాహన కల్పించడం తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాలలో తాగునీరు పారిశుధ్యం రహదారులు విద్య ఆరోగ్యం వ్యవసాయం ఉపాధి గృహ నిర్మాణం పచ్చదనం తదితర అన్ని రంగాలకు సంబంధించిన అభివృద్ధి పనులను సంబంధిత శాఖల సహకారంతో ప్రణాళికలు పొందు పరిచాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ జాకీర్ హుస్సేన్ పంచాయతీరాజ్ ఈ వెంకట్ ఆర్డబ్ల్యూఎస్ నిఖిలేష్ హౌసింగ్ కౌశిక్ ఏపీఓ సంతోష్ కుమార్ మండల పరిధిలోని ఆయా గ్రామాల సర్పంచులు వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

• జిల్లా వైద్యాధికారి జ్ఞానేశ్వర్



వెల్దుర్తి, జూలై 17 (జనంసాక్షి): వర్షాకాలంలో విద్యార్థులు వర్షంలో తడవకుండా జాగ్రత్తలు తీసుకుంటూ ఆరోగ్యంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి జ్ఞానేశ్వర్ తెలిపారు. శుక్రవారం ఆకస్మికంగా స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను తనిఖీ చేపట్టారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ ప్రారంభమైనందున జలుబు, జ్వరం, దగ్గు, ఫ్లూ,, నిమోనియా, మలేరియా, డెంగ్యూ, వైరల్ జ్వరాలు, వాంతులు విరేచనాలు వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు కలుషిత ఆహారం, నీరు తీసుకోవద్దని , వేడి వేడి ఆహారాన్ని తినాలని, శుభ్రమైన మంచి నీటినే తాగాలని, ఆహార పదార్థాలపై మూతలు తప్పక పెట్టాలని, ఈగలు, దోమలు లేకుండా చూసుకోవాలని పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరి పాటించాలన్నారు జలుబు, జ్వరం వస్తే అశ్రద్ధ చేయకుండా సమీప ఆరోగ్య కేంద్రానికి వెళ్లి పరీక్షలు చేయించుకొని చికిత్సలు చేయించుకోవాలన్నారు జిల్లాలో ఇప్పటివరకు 70% హెచ్.పి.వి. ఇమ్యునైజేషన్పూర్తి చేశామని, దీనివల్లవిద్యార్థులకుభవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్,ఇతర క్యాన్సర్ ఇన్ఫెక్షన్లు రాకుండా ముందస్తుగానే నివారించవచ్చని తెలిపారు.

## సర్ ను వేగవంతం చేయాలి

• గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య



రాయికోడు, జూలై 17, (జనంసాక్షి): సర్ ప్రక్రియను కాంగ్రెస్ కోఆర్డినేటర్లు, బూత్ కమిటీ సభ్యులు వేగవంతంగా పూర్తి చేయాలని గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య స్పష్టం చేశారు.శుక్రవారం మండల పరిధిలోని శిరూర్, దౌల్తాబాద్, షాపూర్,గ్రామాలలో కొనసాగుతున్న సర్, కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ అంజయ్య మాట్లాడుతూ అందోల్ నియోజకవర్గంలోని రైకోడ్ మండలం రెండోస్థానంలో ఉందని, మండలంలో మహమ్మదాపూర్ గ్రామం ముందంజలో ఉందన్నారు. రెండు మూడు రోజుల్లో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డి సిఎంఎస్ మాజీ చైర్మన్ సిద్దన్నపాటిల్, మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి,మాజీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలాజీ నరసింహులు, కాంగ్రెస్ పార్టీ సర్ కోఆర్డినేటర్లు సతీష్ కుమార్,మహంకాళి, చరణ్,వి ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు రామ్ పటేల్, కాశీనాథ్ రావు, మారుతిరావు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళపై అత్యాచారం కేసులో నిందితుడికి జీవిత ఖైదు

బెజ్జంకి,జూలై17,(జనంసాక్షి): బెజ్జంకి పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన మహిళపై అత్యాచారం కేసులో నిందితుడికి న్యాయస్థానం కఠిన శిక్ష విధించింది.జంగపల్లి సంతోష్ (33) అనే వ్యక్తిని దోషిగా నిర్ధారించిన గౌరవ న్యాయమూర్తి వై.జయప్రసాద్ జీవిత ఖైదు శిక్షతో పాటు రూ.37,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.ఈ ఘటనకు సంబంధించి 26 మార్చి 2022న బెజ్జంకి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయబడగా,అప్పటి సిద్దిపేట రూరల్ సీఐ వి.జానకిరామ్ రెడ్డి సమగ్ర దర్యాప్తు చేపట్టి కీలక సాక్ష్యాధారాలను సేకరించి పటిష్టమైన ఛార్జిషీట్‌ను న్యాయస్థానంలో దాఖలు చేశారు.విచారణ సందర్భంగా ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాదుల ఆత్మారాములు వాదనలు వినిపించగా, ప్రస్తుత ఎస్సై టి.తిరుపతి,సీఐ విద్యాసాగర్, లైజనింగ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి,సీడీఓ రవి, భరోసా లీగల్ అధికారి సౌమ్య సమన్వయంతో కేసు విచారణలో సహకారం అందించారు. సమర్పించిన సాక్ష్యాధారాలు, సాక్షుల వాంగ్మూలాలు ఇతర ఆధారాలను పరిశీలించిన కోర్టు నిందితుడిని దోషిగా నిర్ధారించి ఈ తీర్పు వెల్లడించింది. నిందితుడికి శిక్ష పడడంలో కృషి చేసిన అధికారులను సిద్దిపేట సీపీ రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ అభినందిస్తూ, మహిళల భద్రతకు తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని నేరస్థులకు శిక్ష పడేలా చేయడంలో ఎలాంటి రాజీ పడబోమని స్పష్టం చేశారు.

## ప్రేమించిన రాధ.. కాపురానికి రాదని



పాపన్నపేట, జూలై 17 (జనంసాక్షి) : ప్రేమించిన రాధ కాపురానికి రాను అని చెప్పడంతో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషాద సంఘటన మెదక్ జిల్లా పాపన్నపేట మండల పరిధి లోని అర్కెల గ్రామంలో వెలుగు చూసింది. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు .. గ్రామానికి చెందిన చిట్యాల ఉదయ్ కుమార్ (23) కూలి పనులు చేసుకుంటూ హైదరాబాద్ లో ఉంటున్నారు. అక్కడ ఉన్న సమయంలో పటాన్ చెరు మండలం ఇంద్రేశం ప్రాంతానికి చెందిన రాధను ప్రేమ వివాహం చేసుకున్నాడు. గత కొంత కాలంగా దంపతుల మధ్య గొడవ జరగడంతో భార్య తన పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో అప్పటి నుంచి ఉదయ్ అర్కేల గ్రామంలో ఉంటున్నాడు. ఈ నెల 15 న భార్యను కాపురానికి రమ్మని పిలవడానికి వెళ్లగా ఆమె కలిసి జీవించలేనని చెప్పింది. ఈక్రమంలో మనస్తాపం చెందిన ఉదయ్ కుమార్ గురువారం రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. శుక్రవారం ఉదయం గమనించిన కుటుంబీకులు పోలీసులకు సమాచారం అందించారు. మృతుడి తల్లి సావిత్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది.

## రోడ్డు బాగుచేయాలని భువనగిరి ఎంపీకి వినతి

• 11వ వార్డు కౌన్సిలర్ ఎం.డి.ఎజాజ్ అహ్మద్



చేర్యాల, జూలై 17 (జనంసాక్షి): చేర్యాల పట్టణంలోని అంగడి బజారు నుండి ఆకునూరు గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి దుస్థితిపై 11వ వార్డు కౌన్సిలర్ ఎం.డి.ఎజాజ్ అహ్మద్ ఆందోళన వ్యక్తం చేశారు. గత 20 సంవత్సరాలుగా ఈ రహదారికి ఎలాంటి మరమ్మత్తులు జరగలేదని, వర్షాకాలంలో బురదతో,ఎండాకాలంలో దుమ్ముతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు,వృద్ధులు,అత్యవసర సేవ వాహనాలు కూడా ఈ రోడ్డుపై ప్రయాణించడానికి ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా శాశ్వత పరిష్కారం లభించలేదన్నారు. ఈ మేరకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి వినతిపత్రం అందజేసి,రహదారి అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించి నాణ్యమైన రోడ్డు నిర్మాణం చేయాలని కోరారు. ఈ రోడ్డు బాగుపడితే చేర్యాల పట్టణం,పరిసర గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని ఆయన అన్నారు.

## ప్రతి శనివారం భక్తి బాటలో...




మెదక్ టౌన్, జులై17, (జనంసాక్షి): మెదక్ పట్టణంలోని చామన్‌లో గల శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయంలో రామభక్త భజన పరివార్ ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీ నుంచి ప్రతి శనివారం రాత్రి 8.00 నుంచి 10.00 గంటల వరకు సమిష్టి భజన కార్యక్రమం నిర్వహించనున్నారు. భక్తులందరూ ఒకే వేదికపై చేరి శ్రీరామ నామస్మరణ, హనుమాన్ భజనలు, ఆధ్యాత్మిక గీతాలతో భక్తి భావాన్ని పంచుకునేలా ఈ కార్యక్రమాన్ని నూతనంగా ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మెదక్ పట్టణంలోని ప్రతి హనుమాన్ భక్తుడు, మహిళలు, యువత, చిన్నారులు కుటుంబ సమేతంగా పాల్గొని భజన కార్యక్రమాన్ని విజయవంతం చేసి భక్తి పరంపరను మరింత బలోపేతం చేయాలని రామ భక్త భజన పరివార్ సభ్యులు కోరారు.

## పక్కాగా భూముల రీ-సర్వే నిర్వహించాలి

• జిల్లా అదనపు కలెక్టర్ నగేష్




టేక్మాల్, జూలై 17 (జనంసాక్షి): భూముల రీ-సర్వేను పక్కాగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూ సమస్యలు తలెత్తకుండా ప్రతి రైతుకు భూ హక్కులు కల్పించేలా రీ-సర్వే చేపట్టాలని సూచించారు.రైతులకు భూ వివాదాలు లేకుండా చేసి, ప్రతి భూ కమతానికి భూధార్ అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. భూ పట్టాలను ప్రక్షాళన చేసి, భూ రికార్డులను పారదర్శకంగా రూపొందించాలని అధికారులను ఆదేశించారు. భూముల హద్దులను ఖచ్చితంగా నిర్ణయించేందుకే రీ-సర్వే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వివరించారు. టేక్మాల్ మండలంలో సంబంధిత తహసీల్దార్‌తో కలిసి విలేజ్ బౌండరీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.సరిహద్దు వివాదాలకు తావు లేకుండా రైతులకు మేలు చేకూరే విధంగా పటిష్ట ప్రణాళికతో కార్యక్రమాన్ని అమలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏడి ల్యాండ్ సర్వే కిషన్, స్థానిక తహసీల్దార్ తులసిరామ్, అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. రైతులకు శాశ్వత భూ హక్కులు కల్పించి భూ వివాదాలకు ముగింపు పలకడమే రీ-సర్వే కార్యక్రమం ప్రధాన లక్ష్యమని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు.

## శంషుద్దీన్పూర్‌లో ఘనంగా మొహర్రం వేడుకలు

• వేలాదిగ పాల్గొన్న వివిధ గ్రామాల భక్తులు



రాయికోడు, జూలై 17, (జనంసాక్షి): మండల పరిధిలోని శంషుద్దీన్పూర్ గ్రామంలో గురువారం రాత్రి మొహర్రం పండుగ వేడుకలను కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మౌలాలి సాహెబ్ పీరును ప్రత్యేకంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో శంషుద్దీన్పూర్ గ్రామస్తులతోపాటు జంబిగి, మాందాపూర్, చెనగపల్లి, మిర్జాపూర్, గంగాపూర్, కాంజమాల్పూర్, రామజీర్గం, షాపూర్, తదితర గ్రామాల భక్తులు పాల్గొని తమ తమ కార్యక్రమాన్ని కొనసాగించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా రైకోడ్ ఎస్సై చైతన్య కిరణ్, ఏఎస్ఐ బక్కన్నల ఆధ్వర్యంలో తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. అతిథులందరికీ నిర్వాహకులు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నరేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలాజీ నర్సింహులు, నియోజకవర్గ కురుమ సంఘం అధ్యక్షులు నాగభూషణం,ఆత్మ కమిటీ డైరెక్టర్ ప్రకాష్, నాయకుడు తోపాల రాములు, పలువురు గ్రామ పెద్దలతో పాటు ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## మహానంది అవార్డు అందుకున్న మెదక్ జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు మురళి



చిన్న శంకరంపేట జూలై 17(జనంసాక్షి): జన సాహితీ అకాడమీ జై తెలంగాణ ఆల్ మ్యారేజ్ బ్యూరో అసోసియేషన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ అవార్డు కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం రుద్రారం గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ తనదైన శైలిలో సమాజంలో ఉన్న అన్ని వర్గాలకు సమస్యలపై పోరాడుతూ కలంతో గళం విప్పాలని విజన్ ఆంధ్ర రిపోర్టర్గా సమాజంలో జరుగుతున్న అవినీతిపై పోరాడుతూ ప్రభుత్వానికి ప్రభుత్వ అధికారులకు అండగా నిలబడి ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు వార్తలు సేకరించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో ముందుంటాడని అందులో భాగంగా హైదరాబాద్ నగరంలోని బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తేదీ 14న తెలంగాణ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య చేతుల మీదుగా మహానంది అవార్డు అందుకోవడం జరిగింది. అనంతరం పత్రిక విలేకరులకు సమావేశం ఏర్పాటు చేసి అవార్డు ఇచ్చినందుకు మరింత గౌరవం పెరిగిందని ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై కలంతో గళం సమస్యలపై పోరాటం కొనసాగిస్తానని మా సేవను గుర్తించి నాకు అవార్డు అందించిన సంస్థ అధినేత డాక్టర్ పాముల రమణ తెలంగాణ తొలి మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య కు అదేవిధంగా జై భీమ్ టీవీ ఫౌండర్ బర్గెల శివ కుమార్ కు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు

## అంగన్వాడి టీచర్ల నియామకాలకు దరఖాస్తుల ఆహ్వానం

- తాజాగా ఈ నెల 23 వరకు దరఖాస్తుల స్వీకరణ
- జహీరాబాద్ ఇన్చార్జి సిడిపిఓ సుశీల



న్యాల్‌కల్, జూలై 17, (జనంసాక్షి): జిల్లా ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు అంగన్వాడి టీచర్ల నియామకాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు.. ఈ నెల 23 వరకు దరఖాస్తుల స్వీకరణ కొనసాగించనున్నట్లు జహీరాబాద్ ఇన్చార్జి సిడిపిఓ సుశీల శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. న్యాల్‌కల్ మండలంలోని ముంగి, చాల్కి, చీకూర్తి, రేజింతల్, కల్ బేమల్, ఇబ్రహీంపూర్, న్యామతాబాద్ గ్రామాల్లో అంగన్వాడి టీచర్ల నియామకాల కోసం తాజాగా ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని, ఈ పాటికే ఆయా అంగన్వాడి కేంద్రాలకు రిజర్వేషన్లను సైతం ఖరారు చేయడం జరిగిందన్నారు. జిల్లా ఉన్నత అధికారుల ఆదేశం మేరకు తాజాగా ఈనెల 23 లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం జహీరాబాద్ లోని సిడిపిఓ కార్యాలయానికి వచ్చి నివృత్తి చేసుకోవాలని సూచించారు.

## స్వగ్రామానికి వస్తూ .. అనంత లోకానికి



పాపన్నపేట, జూలై 17 (జనంసాక్షి): వాహన ప్రమాదం జరిగి ఓ వృద్ధుడు తిరిగి రాని లోకానికి చేరాడు. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు .. కొత్తపల్లి గ్రామానికి చెందిన బ్యాగరి దుర్గయ్య (75) వ్యవసాయం చేసుకుంటూ జీవనం కోన సాగిస్తున్నాడు. గత మంగళవారం ఎల్లాపూర్ లో పని ఉందని ద్విచక్ర వాహనం పై స్వత వెంకటేశంను తీసుకొని ఎల్లాపూర్ వెళ్లారు. పని ముగించుకొని తిరిగి స్వగ్రామమైన కొత్తపల్లికి వస్తున్న క్రమంలో శానాయిపల్లి గ్రామ శివారులో వెనుక నుండి అతివేగంగా వచ్చిన టిప్పర్ టిఎస్ 08 యుజె 9679 నెంబర్ లారీ వీరి వాహనాన్ని ఢీ కొనడంతో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే 108 వాహనం,పోలీసులకు సమాచారం అందించారు. 108 సిబ్బంది ప్రమాదం జరిగిన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. దుర్గయ్య పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ ఆసుపత్రికి తరలించగా గత రెండు రోజులుగా చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించి గురువారం రాత్రి మృతి చెందాడు. మృతుడి భార్య లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది .

## వానదేవుడా కరుణించు.. రాచూరులో కప్పతల్లి పూజలు



వెల్దండ, జులై 17 (జనంసాక్షి): వర్షాకాలం ప్రారంభమైన సరైన వర్షాలు కురవకపోవడంతో వరుణ దేవుడు కరుణించి వర్షాలు సమృద్ధిగా కురిపించాలని శుక్రవారం వెల్దండ మండల పరిధి లోని రాచూరు గ్రామంలో మహిళలు కప్ప కావిడితో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రోహిణి కార్తీ నుంచి ఆరుద్ర కార్తె వరకు ఆశించిన వర్షాలు పడకపోవడంతో వరుణదేవుడు కరుణించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. కరువు పోరాలో చిక్కుకున్న తమ ప్రాంతాన్ని సుభిక్షం చేయాలని వృత్తిగా వర్షాలు కురిపించాలని కప్పతల్లి ఆటలు ఆడి వాన దేవునికి విరుత్సంగా ఆహ్వానం పలికారు. శుక్రవారం ఉదయం నుంచే గ్రామస్తులు, మహిళలు సాంప్రదాయ ముస్తాబులతో ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ముసురు పట్టి పంటలు పండాల్సిన ఈ సమయంలో కరువు చాయలు అమ్ముకోవడంతో ప్రకృతిని శాంతింప చేసేందుకు మహిళలు ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు.

## సారంగరావు పల్లిలో ఘనంగా తీజ్ వేడుకలు



గుండుమాల్, జూలై 17(జనంసాక్షి): గుండుమాల్ మండలంలోని సారంగారావు పల్లి గ్రామం పరిధిలోని భీమ్లానాయక్ తండాలో శుక్రవారం గిరిజనుల సాంస్కృతి పండగ తీజ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. లంబాడీ గిరిజనుల కుల దేవతకు తొమ్మిది రోజులు ప్రత్యేక పూజల నిర్వహణలో భాగంగా ఆరోవ రోజు అయిన శుక్రవారం భక్తి శ్రద్ధలతో పెళ్లి కాని యువతులు మంచి భర్త కోసం, వివాహితలు తమ భర్తల క్షేమం కోసం ఉపవాస దీక్షతో సేవలాల్ మహారాజ్, జగదాంబ మారమ్మ మాతకు గిరిజన సాంప్రదమైన గోధుమ మొలకలతో కూడిన బుట్టలను పూజిస్తూ సంప్రదాయ నృత్యాలు చేస్తూ ఇంటింటికి తిరుగుతూ అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మధ్య నాయక్, రమేష్ నాయక్,వార్డు సభ్యులు శివరాం నాయక్, శ్రీను, భీమ్లా, హన్మంతు, లాల్య నాయక్, కుమ్మరి కుంట తండా ఉప సర్పంచ్ గణేష్, మల్లేష్ యాదవ్, తండా మహిళలు పాల్గొన్నారు.

# వరుణుడి కరుణతో రైతన్నకు ఊరట...

- ఖరీఫ్ సాగుపై పెరిగిన ఆశలు





పుల్కల్, జూలై17,(జనంసాక్షి): గత కొద్ది రోజులుగా వర్షాభావ పరిస్థితులతో ఆందోళన చెందుతున్న రైతులకు వరుణుడు కరుణించాడు. మండల వ్యాప్తంగా కురిసిన వర్షాలతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. వర్షాలు కురవడంతో పొలాల్లో తగినంత తేమ ఏర్పడి ఖరీఫ్ సాగుపై రైతుల్లో కొత్త ఆశలు చిగురించాయి. ఇటీవల ఎండల కారణంగా పంటల సాగు ఆలస్యమవుతుందనే ఆందోళన రైతుల్లో నెలకొంది. వరి, పత్తి, తదితర పంటల సాగుకు వర్షాలు అత్యంత కీలకంగా మారాయి. అయితే రాత్రి నుంచి కురుస్తున్న వర్షాలు రైతులకు ఊరట నిచ్చాయి. మండలంలోని చెరువులు, కుంటలు, వాగులు నీటితో నిండుతుండటంతో భూగర్భ జలాలు కూడా పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. పశువులకు తాగునీటి సమస్య కూడా కొంతవరకు తగ్గనుంది. ఇప్పటికే విత్తనాలు చల్లిన రైతులు పంటలు మంచి దిగుబడిని ఇస్తాయనే ఆశాభావంతో ఉన్నారు.

పుల్కల్ గ్రామానికి చెందిన రైతు పోచారం నర్సింలు మాట్లాడుతూ మరికొన్ని రోజులు ఇలాగే వర్షాలు కురిస్తే ఖరీఫ్ సీజన్‌కు ఎంతో మేలు జరుగుతుంది. పొలాల్లో పచ్చదనం వెల్లివిరిసి రైతులకు ఆర్థికంగా కూడా ఊరట నిస్తుందని తెలిపారు. వ్యవసాయ అధికారులు రైతులు వర్ష పరిస్థితులకు అనుగుణంగా సాగు పనులను వేగవంతం చేయాలని, ఎరువులు, విత్తనాల వినియోగంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

వర్షాల రాకతో గ్రామీణ ప్రాంతాల్లో ఆనంద వాతావరణం నెలకొనగా, ఎండలతో వెలవెల బోయిన పొలాలు మళ్లీ సస్యశ్యామలంగా మారనున్నాయని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మెదక్ పట్టణానికి
## నూతన మాస్టర్ ప్లాన్ అమలుకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలి

- మెదక్ పట్టణ బిఆర్ఎస్ కన్వీనర్ మామిండ్ల ఆంజనేయులు



మెదక్ బ్యూరో, జూలై 17 (జనంసాక్షి): మెదక్ పట్టణ అభివృద్ధికి అత్యంత కీలకమైన నూతన మాస్టర్ ప్లాన్‌ను తక్షణమే అమలు చేయాలని మెదక్ పట్టణ టీఆర్ఎస్ కన్వీనర్, 5వ వార్డు కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని మున్సిపాలిటీలకు దాదాపు 40 సంవత్సరాల క్రితం రూపొందించిన పాత మాస్టర్ ప్లాన్‌ల స్థానంలో నూతన మాస్టర్ ప్లాన్‌లు రూపొందించే ప్రక్రియలో భాగంగా, గత పాలకవర్గం మెదక్ పట్టణానికి సంబంధించిన సమగ్ర సర్వేలను పూర్తిచేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాన్నారు. అయితే రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితులు, ఎన్నికల కోడ్ అమలులో ఉండటం వల్ల ఆ ప్రక్రియ నిలిచిపోయిందని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా, నూతన మాస్టర్ ప్లాన్ అమలుపై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం వల్ల మెదక్ పట్టణ అభివృద్ధి తీవ్రంగా దెబ్బ తింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. మాస్టర్ ప్లాన్ లేకపోవడంతో కొత్త భవనాలకు నిర్మాణ అనుమతులు జారీ కావడం లేదని, దీంతో ప్రజలు అక్రమ నిర్మాణాల వైపు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు. ఫలితంగా మున్సిపాలిటీకి రావాల్సిన నిర్మాణ అనుమతి ఫీజులు, ఆస్తి పన్నులు వంటి ఆదాయం కోల్పోయి ఆర్థికంగా నష్టపోతోందని పేర్కొన్నారు. ఇప్పటికే మాస్టర్ ప్లాన్ పరిధిలో నిర్మించిన భవనాలకు బిల్డింగ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ ద్వారా పూర్తిస్థాయి అనుమతులు కల్పించాలని, అలాగే మెదక్ పట్టణ నూతన మాస్టర్ ప్లాన్‌ను వెంటనే ఆమోదించి అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని జిల్లా కలెక్టర్‌తో సమన్వయం చేసి మెదక్ పట్టణ నూతన మాస్టర్ ప్లాన్‌కు త్వరితగతిన ఆమోదం వచ్చేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. మెదక్ పట్టణ భవిష్యత్ అభివృద్ధి దృష్ట్యా జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో పందుల బెడదకు చెక్...

- పరిశుభ్రత కోసం మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ప్రత్యేక చర్యలు



కల్వకుర్తి, జులై17(జనంసాక్షి): కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో రోడ్లపై,ఇళ్ల ముందు సంచరిస్తున్న పందుల బెడదను అరికట్టేందుకు శుక్రవారం కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ప్రత్యేక చర్యలు చేపట్టారు.గత కొంత కాలంగా కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో పందులు యథేచ్ఛగా తిరుగుతూ మురికిని పెంచుతూ, రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్నాయి. దీంతో స్థానిక ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారని కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్‌లకు ఫిర్యాదులు అందినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో స్పందించిన కల్వ కుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ మున్సిపాలిటీ అధి కారులతో సమన్వయం చేసుకుని పందులను పట్టుకుని మున్సిపాలిటీ వెలుపలికి తరలించే ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించారు.

**కల్వకుర్తి మున్సిపాలిటీ పరిశుభ్రతను కాపాడడమే లక్ష్యం...**

కల్వకుర్తి మున్సిపాలిటీలో పరిశుభ్రతను కాపాడడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. కల్వకుర్తి మున్సిపాలిటీని పరిశుభ్రంగా ఉంచడం ప్రతిఒక్కరి బాధ్యతని పందుల వల్ల అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది కాబట్టి మున్సిపాలిటీ అధికారుల సహకారంతో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్లు నాజియా మక్బూల్, షేక్ ఏజాస్,లతో పాటు మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**కల్వకుర్తి మున్సిపాలిటీ ప్రజల హర్షం...**

పందుల బెడద తొలగించేందుకు కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ తీసుకున్న చర్యలపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యంగా పాఠశాలల పిల్లలు,వృద్ధులు రోడ్లపై స్వేచ్ఛగా తిరిగేందుకు అవకాశం కలుగుతుందని వారు పేర్కొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి పనిచేసే ఏకైక యూనియన్...

- హెల్త్ కార్డులు.. అక్రిడేషన్ల విషయంలో త్వరలోనే ఉద్యమ కార్యచరణ
- టీయూడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్
- టీడబ్ల్యూజెహెచ్ 143 అడహాక్ కమిటీ కన్వీనర్గా వి.శివ కుమార్..కో కన్వీనర్గా చింతకాయల వెంకటేష్

**మహబూబ్‌నగర్ అర్బన్ జూలై 17(జనంసాక్షి):** జర్నలిస్టు సంక్షేమానికి ముందు నుంచి పోరాటం చేస్తున్న ఏకైక యూనియన్ టియుడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ అని ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ అన్నారు.. శుక్రవారం మహబూబ్నగర్లోని ప్రెస్ క్లబ్ భవనంలో ఏర్పాటుచేసిన సంఘం ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సంఘం బలోపేతనంగా ఉందని అధికార పార్టీకి అనుబంధంగా ఉన్న యూనియన్ రెండున్నరేళ్ళ కాలంలో జర్నలిస్టుల సంక్షేమానికి చేసింది ఏమి లేదని విమర్శించారు..

జర్నలిస్టులకు హెల్త్ కార్డులు అమలు కావడం లేదన్న ఫిర్యాదులు ఉన్నాయని అ క్రడిటేషన్ కార్డుల విషయంలోనూ గందరగోళ పరిస్థితులు నెలకొని ఉన్నాయని వీటిపై త్వరలోనే యూనియన్ ఆధ్వర్యంలో ఉద్యమ కార్యచరణ నిర్వహించనున్నామని హెచ్చరించారు.. జిల్లాలో పెద్ద ఎత్తున సభ్యత నమోదు కార్యక్రమాన్ని నిర్వహించాలని నెల రోజుల్లో సభ్యత కార్యక్రమాలను పూర్తి చేసి తర్వాత మహాసభలు నిర్వహించి జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరుగు తుందన్నారు..

అన్ని మండలాల్లో కూడా కమిటీలను నియమించడం జరుగుతుందని భవి ష్యత్తు మళ్ళీ టీయూడబ్ల్యూజే హెచ్143 యూనియన్ దే ఉంటుందని చేశారు. డెస్క్ జర్నలిస్టులకు కూడా పూర్తిగా అండగా ఉండి వారి సంక్షేమం కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు.




ఈ సందర్భంగా సభ్యత నమోదు కార్యక్రమాలను ప్రారంభించారు.. వివిధ యూనియన్లకు చెందిన జర్నలిస్టులు పెద్ద ఎత్తున టీయూడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ సభ్యత్వాలను స్వీకరించారు. ఈ సందర్భంగా అడా కమిటీని నియమించారు.. అడహాక్ కమిటీ జిల్లా కన్వీనర్గా వి శివకుమార్ కోకన్వీనర్ గా చింతకాయల వెంకటేష్‌లను రాష్ట్ర కమిటీ నియమించింది.. ఈ కార్యక్ర మంలో సంఘం రాష్ట్ర కోశాధికారి యోగానంద్ ..జాతీయ కౌన్సిల్ సభ్యులు భాస్కర్, తిరుపతి నాయక్.. జిల్లా జర్నలిస్టులు పి రవికుమార్ ..నరేంద్ర చారి, నరేందర్ గౌడ్, శివకుమార్ మధుసూదన్ రావు ..తేజ వెంకట్ ..సతీష్ కుమార్, జీ రవికుమార్, గోపి.. కిరణ్ సాయికుమార్ ..శ్రీనివాస్ ..కృష్ణ అంజి ..శేఖర్ గౌడ్ ..వెంకటేష్ గౌడ్ సుదీప్ రెడ్డి..లక్ష్మణ్ ..జక్కగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# రిపోర్టర్‌పై కులదూషణ, దాడి కేసులో 11 మందికి ఏడాది జైలు

- అక్రమ ఇసుక రవాణాను వెలుగులోకి తేవడంతో దాడి
- ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టు కీలక తీర్పు
- ప్రతి నిందితుడికిరూ.20వేల జరిమానా

**అడ్డాకుల, జులై 17 (జనంసాక్షి):** మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకుల మండలంలో 2021లో అనుమతులు లేకుండా ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలింపును అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఓ రిపోర్టర్‌పై కులం పేరుతో దూషిస్తూ దాడి చేసిన కేసులో ఎస్సీ,ఎస్టీ ప్రత్యేక కోర్టు కీలక తీర్పు వెలువరించింది. కేసును సమగ్రంగా విచారించిన న్యాయస్థానం 11 మంది నిందితులను దోషులుగా నిర్ధారిస్తూ ప్రతి ఒక్కరికి ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు రూ.20 వేల జరిమానా విధించింది. ప్రాసిక్యూషన్ సమర్పించిన వాదనలు, సాక్ష్యాధారాలను పరిశీలించిన అనంతరం నిందితులపై నమోదైన అభియోగాలు రుజువయ్యాయని కోర్టు పేర్కొంది. బాధితుడిని కులం పేరుతో దూషించడం, శారీరకంగా దాడి చేయడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణించిన న్యాయస్థానం ఈ శిక్షను విధించింది. ఈ తీర్పుతో బాధిత రిపోర్టర్‌కు న్యాయం జరిగినట్లుగా భావిస్తున్నారు. అక్రమ కార్యకలాపాలను వెలుగులోకి తీసుకువచ్చే పాత్రికేయులపై దాడులు, అలాగే ఎస్సీ/ఎస్టీ అత్యాచార



నిరోధక చట్టం కింద నమోదయ్యే కేసుల్లో చట్టం కఠినంగా అమలవుతుందనే స్పష్టమైన సందేశాన్ని ఈ తీర్పు ఇస్తోందని న్యాయవర్గాలు అభిప్రాయ పడుతున్నాయి.

# ప్రీ-ప్రైమరీ విద్య చిన్నారుల మేధో వికాసానికి పునాది

- ఎంఈఓ మంజులా దేవి

**జడ్చర్ల, జూలై 17 (జనంసాక్షి):** చిన్నారుల మేధో వికాసానికి ప్రీ – ప్రైమరీ విద్య బలమైన పునాది అని ఎంఈఓ మంజులా దేవి పేర్కొన్నారు. జడ్చర్ల మండలంలోని గంగాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రీ – ప్రైమరీ విభాగాన్ని ఆమె ముఖ్య అతిథిగా హాజరై శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఆటపాటల ద్వారా నేర్చుకునే విద్యావిధానం చిన్నారులలో సృజనాత్మకతను, చదువుపై ఆసక్తిని పెంపొందిస్తుందని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న నాణ్యమైన విద్యాబోధనను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని, తమ పిల్లలను ప్రీ – ప్రైమరీ విభాగాల్లో చేర్పించాలని పిలుపునిచ్చారు. గ్రామ సర్పంచ్ గిరిప్రసాద్ రిబ్బన్ కట్ చేసి నూతన తరగతి గదిని ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో గ్రామ ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ యాదవ్, ఉప సర్పంచ్ రవి, వార్డు సభ్యులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపా



ధ్యాయులు అనంతప్ప, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదయ్య, ఉపాధ్యాయులు కవిత, ప్రీ-ప్రైమరీ ఉపాధ్యాయురాలు కల్పన, ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా అధ్యక్షుడు సుగురు రాముకు ఘన సన్మానం

- చిట్యాల గ్రామ శాలివాహ యువకుల శుభాకాంక్షలు

**వనపర్తి రూరల్, జూలై 17, (జనంసాక్షి):** ఇటీవల వనపర్తి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన సుగురు రామును శుక్రవారం ఆయన స్వగృహంలో వనపర్తి మండలం చిట్యాల గ్రామానికి చెందిన శాలివాహ యువకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన సుగురు రాము ప్రజల విశ్వాసానికి అనుగుణంగా పనిచేస్తూ జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. సన్మానానికి స్పందించిన సుగురు రాము, తనపై నమ్మకం ఉంచి అభినందనలు తెలిపిన యువకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, జిల్లా అభివృద్ధికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల ఆశయాలకు అనుగుణంగా



పనిచేస్తానని అన్నారు. యువత సమాజ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని, సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బుద్దారం నర్సింహ, బొడ్డపల్లి వెంకటేష్, గుమ్మడం నర్సింహ, చిట్యాల రాము, సుగురు వెంకటేష్, బాలకృష్ణ, అశోక్, రమేష్, రాజు, నరేందర్, అభి, రాజేష్, మహేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల సమస్యలను పరిష్కరించండి



**గద్వాల, జూలై 17 (జనంసాక్షి):** సిందనూరు బోయలగూడెం ఇందువాసి తదిత గ్రామాల ప్రయాణికుల ఇబ్బందులు గమనించి, బస్సు ట్రిప్పులు పెంచాలని డిపో మేనేజర్ కి వినతి పత్రం ఇచ్చిన, బోయిలు గూడెం సర్పంచ్ ఓంకార్. ఆదివారం గవర్నమెంట్ సెలవు రోజు కూడా యధావిధిగా బస్సులు ప్రయాణం కల్పించాలని తెలిపారు. ఐజా నుండి సింధనూరు బస్సు గతంలో ఏడు ట్రిప్పులు తిరిగే బస్సు కేవలం రెండే ట్రిప్పులకు పరిమితం చేసిన సందర్భంగా సమస్యను వివరించచరు.వెంటనే డిఎం స్పందించి ఐజా టు సింధనూరు బస్సు యధావిధిగా కొనసాగించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారని, ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించి డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించినట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందువాసి సుధీర్ గౌడ్, గురు నరసన్న,భీమనగౌడ్, పాల్గొన్నారు.


# విద్యార్థులకు ఏవోపీఏ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగుల పంపిణీ




**గోపాలపేట, జూలై 17 (జనంసాక్షి):** గోపాలపేట మండల పరిధిలోని ఎంపీపీఎస్ బండపల్లి పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుల చొరవతో ఆర్యవైశ్య ఆఫీసర్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఆవోపా), వనపర్తి జిల్లా ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థులందరికీ స్కూల్ బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా గోపాలపేటకు చెందిన ప్రముఖ దాత శ్రీ ప్రకాశ్ గారు పాఠశాల మౌలిక వసతుల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఎంఆర్సీ అవసరాలను దృష్టిలో ఉంచుకుని కంప్యూటర్ కుర్చీలు, టేబుళ్లను విరాళంగా అందజేస్తానని ప్రకటించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి చేయూతనందిస్తూ ఏవోపీఏ సభ్యులు, శ్రీ ప్రకాశ్ గారు అందించిన సహాయం పట్ల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని పలువురు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో సీఆర్సీ హెచ్ఎం, పాఠశాల ఉపాధ్యాయులు, సీఆర్పీ, ఏఏపీసీ చైర్‌పర్సన్, ఏవోపీఏ జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అతిథులను ఘనంగా సన్మానించి వారి సేవలను అభినందించారు.

# డిగ్రీ చేరేందుకు చివరి అవకాశం

- జూలై 20 నుంచి 26 వరకు స్పెషల్ ఫేజ్




**నాగర్‌కర్నూల్, జూలై 17 (జనంసాక్షి):** 2026-27 విద్యా సంవత్సరానికి డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాల కోసం స్పెషల్ ఫేజ్ నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మదన్ మోహన్ తెలిపారు. ఇప్పటివరకు డిగ్రీలో ప్రవేశం పొందని విద్యార్థులకు ఇదే చివరి అవకాశమని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్పెషల్ ఫేజ్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ ఈ నెల 20వ తేదీ నుంచి 26వ తేదీ వరకు మాత్రమే ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఫేజ్‌కు సంబంధించిన కరపత్రాలను కళాశాల ఆవరణలో అధ్యాపకుల సమక్షంలో విడుదల చేశారు. ఇంటర్మీడియట్ పూర్తిచేసిన విద్యార్థులు ఆలస్యం చేయకుండా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేరుగా సంప్రదించి ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ మదన్ మోహన్ కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అంజయ్య, వనిత, ఉమాదేవి, కోదండ రాములు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై ఎస్సై కురుమూర్తి కొరడా

• ట్రాక్టర్ స్వాధీనం.. డ్రైవర్, యజమానిపై కేసు నమోదు



**కల్వకుర్తి,జూలై 17,(జనంసాక్షి):** అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను ఎస్సై కురుమూర్తి ఆధ్వర్యంలో పోలీసులు పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. శుక్రవారం అర్ధరాత్రి లింగసానిపల్లి గ్రామం నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను తర్నికల్ గ్రామం సమీపంలో తనిఖీల సందర్భంగా గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించి,డ్రైవర్‌తో పాటు వాహన యజమానిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేశారు. అక్రమ ఇసుక రవాణాపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని,ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై కురుమూర్తి హెచ్చరించారు.

## భూ భారతి రీ-సర్వేపై రైతులకు అవగాహన



**మహమ్మదాబాద్, జూలై1 (జనంసాక్షి):** భూ భారతి భూముల పునఃసర్వే కార్యక్రమంపై రైతులకు అవగాహన కల్పించేందుకు,శుక్రవారం మహమ్మదాబాద్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రామ్‌లాల్ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు.సర్వేశాఖ సహాయ సంచాలకులు అశోక్,డీఐ మూసా, తహసీల్దార్ విద్యాసాగర్ రెడ్డి భూముల పునఃసర్వే విధానం,అవసరమైన పత్రాలు,సర్వే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు.రైతుల సందేహాలకు సమాధానాలు ఇచ్చి,భూ రికార్డుల్లో లోపాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## పోలీస్ జాగిలాల నూతన భవనాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ జి. పాటిల్





**ఈ సందర్భంగా జిల్లాలో ఉన్న పోలీస్ జాగిలాల రకాలు, వాటి విధులు, శిక్షణ వివరాలు:** రికార్డులను, ప్రస్తుత స్థితిగతులను రిజర్వ్ ఇన్స్పెక్టర్ (RI) జగన్ ఎస్పీ గారికి వివరించారు. జిల్లాలో ఉన్న పోలీస్ జాగిలాల వివరాలు 1)బ్రూనో 2)బోల్ట్ 3)ధ్రువ 4)టీనా 5)జాస్మిన్ 6)రాడో 7)రాణా నేరాల అన్వేషణలో, నిందితు లను పట్టుకోవడంలో, అలాగే విస్ఫోటక పదార్థాల గుర్తింపు, వీఐపీల బందోబస్తు తదితర క్లిష్టమైన రక్షణ విభాగాల్లో పోలీస్ జాగిలాల పాత్ర ఎంతో కీలకమైనదని, వీటికి అనువైన వాతావరణం, మెరుగైన వసతులు కల్పించా లనే ఉద్దేశంతోనే ఈ నూతన భవనాన్ని అత్యాధునిక సౌకర్యాలతో అందు బాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ డిఎస్పి శ్రీనివాస్, నాగర్ కర్నూల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి, కొల్లాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శంకర్, రిజర్వు ఇన్స్పెక్టర్ జగన్, రాఘవ రావు, ఆర్ఎస్ఐలు ప్రశాంత్, శివాజీ, కళ్యాణ్, గౌస్ పాషా, రామ్ రెడ్డి, పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు డాగ్ స్క్వాడ్ హ్యాండ్లర్లు పాల్గొన్నారు.

# ఏఎన్‌సీ పరీక్షలకు 102 సేవలే వినియోగించాలి

• కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

• ఆశా కార్యకర్తలకు స్పష్టమైన ఆదేశాలు.. గర్భిణీలకు నాణ్యమైన సేవలపై దృష్టి





**కల్వకుర్తి,జూలై 17,(జనంసాక్షి):** గర్భిణీ మహిళలను ఏఎన్‌సీ పరీక్షల కోసం ఆసుపత్రులకు తీసుకురావడంలో తప్పనిసరిగా 102 అంబులెన్స్ సేవలనే వినియోగించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఆశా కార్యకర్తలను ఆదేశించారు. శుక్రవారం కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన వివిధ విభాగాలను పరిశీలించి వైద్య సేవల తీరుపై సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రికి ఏఎన్‌సీ పరీక్షలకోసం వచ్చిన గర్భిణీలతో మాట్లాడి వారు బస్సులో వచ్చినట్లు తెలుసుకోవడంతో, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న 102 సేవలను ఎందుకు వినియోగించలేదని ఆశా కార్యకర్తలను ప్రశ్నించారు. ఇకపై ప్రతి గర్భిణికి సురక్షిత, ఉచిత రవాణా కల్పించేందుకు 102 సేవలను తప్పని సరిగా ఉపయోగించాలని సూచించారు. అనంతరం ఏఎన్‌సీ విభాగంలో నమోదు వివరాలు, రోజువారీ పరీక్షల సంఖ్య, హైరిస్క్ గర్భిణీల గుర్తింపు, వైద్య సేవల నిర్వహణను పరిశీలించారు. గర్భిణీల ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన అన్ని పరీక్షలు సకాలంలో నిర్వహించాలని వైద్యాధికారులకు సూచించారు. వార్డులను సందర్శించి రోగులతో మాట్లాడిన కలెక్టర్ మందుల లభ్యత, వైద్యుల అందుబాటు, పరిశుభ్రత,సిబ్బంది స్పందనపై వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వాసుపత్రులపై ప్రజల్లో విశ్వాసం పెరిగేలా నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు. తనిఖీలో మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల, ఆర్డీవో జనార్దన్‌రెడ్డి,మున్సిపల్ కమిషనర్ మహమ్మద్, తహసీల్దార్ ఇబ్రహీం, డాక్టర్ శివరాం, డిప్యూటీ డీఎంహెచ్‌ఓతో పాటు వైద్యాధికారులు పాల్గొన్నారు.

## ఓటర్ల డిజిటైజేషన్‌పై అదనపు కలెక్టర్ పరిశీలన



**నవాబ్‌పేట, జూలై 17(జనంసాక్షి):** జిల్లాలో నిర్వహిస్తున్న ఓటర్ జాబితా సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా శుక్రవారం జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్ఓ), రెవెన్యూ అదనపు కలెక్టర్ జెఎల్‌బి హరిప్రియ నవాబ్‌పేట మండలంలోని కొల్లూర్ గ్రామంలో ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ స్టేషన్ నంబర్లు 1,2,3, 5లలో జరుగుతున్న డిజిటైజేషన్ పురోగతిని తనిఖీ చేసి, ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా తప్పులు లేకుండా వేగవంతంగా, పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీలో నవాబ్‌పేట తహసీల్దార్, బీఎల్ఓ సూపర్‌వైజర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు



**జడ్చర్ల, జూలై 17 (జనంసాక్షి):** అర్హులైన పేదలందరికీ సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఇందులో భాగంగానే పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పట్టాలను పంపిణీ చేస్తున్నామని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. జడ్చర్ల మున్సిపాలిటీ 9వ వార్డు బాలమ్మ గుడిసెలకు చెందిన లబ్ధిదారు సత్యమ్మకు శుక్రవారం ఇంటి నిర్మాణ పట్టాను అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, పేదల సొంతింటి కల సాకారమయ్యే వరకు ప్రభుత్వం పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారు సత్యమ్మ మాట్లాడుతూ నా సొంతింటి కల నేడు నెరవేరింది. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నాకు పట్టా రావడంతో ఎంతో సంతోషంగా ఉంది. మాకు అండగా నిలిచి పట్టా ఇప్పించిన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వంశీకృష్ణ చారి, మాజీ కౌన్సిలర్ చైతన్య చౌహాన్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు కమలం శేఖర్, ఎన్ఎస్‌యుఐ నాయకులు దినేష్ నాయక్, సాంబశివ, తుంగ రఘు, చాగంటి రఘు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యా, వైద్యభివృద్ధికి కృషి

• ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యా బోధన చేయాలి

• గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య

• షాపూర్ లో పాఠశాల పునః ప్రారంభం





**రాయికోడు, జూలై17, (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్యం అభివృద్ధికి ఎన లేని కృషి చేస్తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య స్పష్టం చేశారు. శుక్రవారం మండల పరిధిలోని షాపూర్ గ్రామంలో డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ సిద్ధన్న పాటిల్,మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం సుధాకర్ రెడ్డి,ఎంఈఓ జి నర్సింలు, గ్రామ సర్పంచ్ నాగేశ్వరరావు లతో కలిసి ప్రాథమిక పాఠశాలను రిబ్బన్ కట్ చేసి పునః ప్రారంభించారు. సరస్వతి మాత చిత్రపటానికి జ్యోతి ప్రజలను గావించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో చైర్మన్ అంజయ్య మాట్లాడుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో విద్య వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని గుర్తుచేశారు. మంత్రి సహకారంతో ఆందోల్ నియోజకవర్గంలో దాదాపు 2వేల కోట్ల రూపాయల పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. మంత్రి సహకారంతో రైకోడ్ మండలంలోని కేజీబీవీ, మోడల్ స్కూల్, ఎస్సీ, బీసీ హాస్టల్స్, రెసిడెన్షియల్ పాఠశాలల వద్ద వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసి విద్యార్థులకు మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఎంఈఓ నరసింహులు ఏప్రిల్ మాసం నుండి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల వద్దకు వెళ్లి విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలోని చేర్పించేందుకు కృషి చేయడం పట్ల ఎంఈఓ పనితీరును అభినందించారు.డీసీఎంఎస్ మాజీ చైర్మన్ సిద్దన్నపాటిల్, మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డిలు మాట్లాడుతూ షాపూర్ గ్రామంలో పాఠశాల పునః ప్రారంభం కావడానికి కృషి చేసిన సర్పంచ్ నాగేశ్వరరావును అభినందించారు.ఎంఈఓ నర్సింలు మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల వ్యాప్తంగా దాదాపు 200 మంది విద్యార్థులను వారి తల్లి దండ్రులను ఒప్పించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించినట్లు చెప్పారు. అనంతరం సర్పంచ్ నాగేశ్వరరావు అతిథులందరికీ శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీరభద్రేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలాజీ నరసింహులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్, మాజీ వైస్ చైర్మన్ మహంకాళి, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏ ప్రభాకర్, సర్పంచ్ చరణ్, పలువురు ఉపాధ్యాయ బృందంతో పాటు నాయకులు సతీష్ కుమార్, మారుతి రావు, అంబదాస్ రావు,దశరథ్, తదితరులు పాల్గొన్నారు.



# వృద్ధ మహిళలకు ఉచిత కంటి శుక్లాల శస్త్రచికిత్స

- **జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, జులై 17(జనంసాక్షి):** శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లోని ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలపై విస్తృత స్థాయి సమీక్షా సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లాలో మహిళా సంఘాల్లో సభ్యులుగా ఉన్న వృద్ధ మహిళలకు కంటి శుక్లాల క్యాటరాక్ట్ సమస్యలు ఉంటే అలాంటి వారిని ప్రత్యేకంగా గుర్తించి, వారికి ఉచితంగా పరీక్షలు, శస్త్రచికిత్సలు నిర్వహించేలా తాను స్వయంగా చర్యలను చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు.జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న మహిళా సంఘాల సభ్యుల్లో వయోభారంతో కంటి శుక్లాల సమస్యతో బాధపడుతున్న మహిళలు చాలామంది ఉన్నారని, ఇటీవలే తాడూరు మండలం రైతుల గ్రామంలో ఒక మహిళను గుర్తించడం జరిగిందని తెలిపారు. అలాంటి వారు ఆర్థిక ఇబ్బందులు లేదా అవగాహన లోపం కారణంగా చికిత్సకు దూరమవుతున్నారని కలెక్టర్ తెలిపారు. అందువల్ల ప్రతి గ్రామంలో అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి, శుక్లాల సమస్యతో బాధపడుతున్న వృద్ధ మహిళలను గుర్తించి వారి పూర్తి వివరాలతో జాబితాను సిద్ధం చేయాలని సూచించారు.గుర్తించిన మహిళలందరికీ తూడుకుర్తి గ్రామంలోని ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రిలో ప్రత్యేకంగా కంటి శుక్లాల పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు చేయించేందుకు ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి యజమాన్యంతో మాట్లాడి అవసరమైన



ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.అంతేకాకుండా, గ్రామాల నుంచి ఆసుపత్రికి వెళ్లి రావడానికి అవసరమైన రవాణా సదుపాయాన్ని కూడా తానే స్వయంగా కల్పిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. రవాణా సమస్య కారణంగా ఒక్క మహిళ కూడా చికిత్సకు దూరం కాకుండా అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు స్పష్టం చేశారు.

మహిళా అభివృద్ధి, గ్రామీణాభివృద్ధి, కృషి వైద్య ఆరోగ్య శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి, అర్హులైన ప్రతి వృద్ధ మహిళకు ఈ సేవలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో మహిళా సంఘాల ద్వారా విస్తృత అవగాహన కల్పించి, కంటి సమస్యలతో బాధపడుతున్న వారిని వెంటనే గుర్తించి చికిత్సకు పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా వృద్ధ మహిళలకు మెరుగైన కంటి ఆరోగ్యం అందించడంతో పాటు, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ తెలిపా

# దుబాయిలో ఉద్యోగాలకై 21న ఇంటర్వ్యూలు

**గద్వాల నడిగడ్డ, జులై 17(జనంసాక్షి);** తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్పవర్ కంపెనీ లిమిటెడ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కార్మిక, ఉపాధి శిక్షణ మరియు ఫ్యాక్టరీల శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న నమోదిత రిక్రూట్మెంట్ ఏజెన్సీ దుబాయ్ లోని ప్రముఖ కంపెనీలో ఉద్యోగాలకై ఆసక్తిగల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ప్రశాంతి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన అర్హత కలిగిన నైపుణ్యం గల అభ్యర్థులకు విదేశీ ఉపాది అవకాశాలు కల్పించడం టామ్ కామ్ ప్రధాన లక్ష్యమని, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లోని దుబాయ్ లో ఉన్న ఒక ప్రముఖ కంపెనీలో అత్యవసర విదేశీ ఉద్యోగ ఆకాశాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం క్లీనర్స్, టైల్ మేసన్, ఆల్ రౌండ్ మేసన్, బ్లాక్,ప్లాస్టర్ మేసన్, స్టీల్ పీక్సర్, షట్టరింగ్ కార్పెంటర్, ప్లంబర్, ఇండస్ట్రియల్ ఎలక్ట్రిషియన్, ఫినిషింగ్ కార్పెంటర్, ఎంఐజి వెల్డర్, జనరల్ హెల్పర్ ట్రేడ్లలో 500 మంది అభ్యర్థుల అవసరం ఉందన్నారు. నైపుణ్య గ్రేడ్ ప్రకారం ఓవర్ టైమ్ తో పాటు జీతం అందించబడుతుందనీ, వసతి, రవాణా, వంటగది సౌకర్యం యజమాని ద్వారా కల్పించబడుతుందన్నారు. పని గంటలు రోజుకు 9 గంటలు అని, ఆసక్తి గలవారు ఓవర్ టైమ్ కూడా పనిచేసేందుకు అవకాశం ఉందన్నారు. జాయినింగ్ ఎయిర్ టిక్కెట్ ఖర్చును అభ్యర్థి భరించాల్సి ఉంటుందన్నారు. ఆసక్తిగల ట్రేడ్లలో ఆసక్తిగల అభ్యర్థులకు సంబంధిత అనుభవం ఉండాలన్నారు. ఈ నియామకం ఆఫ్ లైన్ ఇంటర్వ్యూ ప్రక్రియ ద్వారా ఈ నెల 21న హైదరాబాద్లోని మసబ్ ట్యాంక్ సమీపంలో ఉన్న కొత్త టామ్కామ్ కార్యాలయం (టీజీఐఐసీ భవనం) లో జరగనున్నాయన్నారు.ఆసక్తిగల అభ్యర్థులు నవీకరించిన రెజ్యూమె, పాస్పోర్ట్, విద్యార్హత, అనుభవ ధృవపత్రాలతో ఇంటర్వ్యూకు హాజరు కావచ్చన్నారు. ఇతర వివరాలకు 8328602231, 9440050951, 9440051452 నంబర్లలో సంప్రదించవచ్చని ఆమె పేర్కొన్నారు.

## పేట జిల్లా కోర్టులో
# మూడో రోజు కొనసాగిన వీధుల బహిష్కరణ



**నారాయణపేట జూలై 17(జనంసాక్షి):** న్యాయవాది ఉండేకోడ్ నీరజ్ పై జరిగిన దాడిని నిరసిస్తూ నారాయణపేట జిల్లాకోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం వరుసగా మూడో రోజు న్యాయవాదులు కోర్టు విధులనుబహిష్కరించారు.సంబంధించిన నిదితులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎస్సై, సిఐలను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో జిల్లా ఎస్పీని కలిసి విన్నవించినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు లేవని అన్నారు.చర్యలు తీసుకోక పోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్, ఉపాధ్యక్షుడు నందు నామాజీ, ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి,కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్,న్యాయవాదులు పాల్గొన్నారు.

# సెట్విన్‌లో విద్యార్థులకు విజయవంతంగా తుది పరీక్షలు

- **హాజరైన సెట్విన్ రాష్ట్ర చైర్మన్ గిరిధర్ రెడ్డి, ఎండి ఉపేందర్ రెడ్డి**
- **పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హనుమంతు**

**మక్తల్, జూలై 17 (జనంసాక్షి):** మక్తల్ సెట్విన్ లో మంత్రి వాకిటి శ్రీహరి చేతులమీదుగా ప్రారంభమై తొలి బ్యాచ్ లో శిక్షణ పూర్తి చేసుకున్న టైలరింగ్ బ్యూటీషియన్ మగ్గం వర్క్ కంప్యూటర్ ట్రైనింగ్ విద్యార్థులకు శుక్రవారం తుది దశ పరీక్షలు విజయవంతంగా నిర్వహించినట్లు మక్తల్ సెట్విన్ కోఆర్డినేటర్ విజయ్ కుమార్ తెలిపారు. పరీక్షలను సెట్విన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించగా సెట్విన్ రాష్ట్ర చైర్మన్ గిరిధర్ రెడ్డి, ఎండి ఉపేందర్ రెడ్డి పర్యవేక్షించారని తెలిపారు. వీరితోపాటు మున్సిపల్ చైర్మన్ వాకిటి మానస హనుమంతు స్వయంగా హాజరై పరీక్ష తీరుతనులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షల నిర్వహణ కోసం ఇన్స్ట్రక్టర్లుగా హైదరాబాద్ నుంచి అనిత సరిత వనజ మాధవి పర్యవేక్షించారని అన్నారు. మొదటి బ్యాచ్



విద్యార్థులకు తుది పరీక్షలతో శిక్షణ పూర్తయిందని, అతి త్వరలో వారికి సర్టిఫికెట్లను అందజేయడం జరుగుతుందని అన్నారు. సోమవారం నుంచి రెండో బ్యాచ్ విద్యార్థులకు శిక్షణ ప్రారంభం అవుతుందని, పేర్లు నమోదు చేసుకున్న విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరు కావాలని సూచించారు. కార్యక్రమంలో మక్తల్ సెట్విన్ ట్రైనర్లు తిమ్మప్ప, స్వప్న, ఫర్జానా, వీరమ్మ, సిబ్బంది ప్రవీణ్, లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదల గడపకు
# సొంతింటి ఆనందం.. ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ

**బెజ్జంకి,జూలై 17,(జనంసాక్షి):** మండలంలోని బేగంపేట్ గ్రామంలో దేశబోయిన రజిత–మహేష్ దంపతులకు,అలాగే తోటపెల్లి గ్రామానికి చెందిన అంకమల్లు ఎల్లమ్మకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల భూమిపూజ కార్యక్రమంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లింగాల శ్రీనివాస్ ముఖ్య అతి



థిగా పాల్గొని భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా లింగాల శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే పేదల సొంతింటి కల నెరవేరుతోందని అన్నారు.బడుగు,బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని,ప్రతి అర్హ కుటుంబానికి సొంతిల్లు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు.ప్రస్తుతం గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభమవుతుండటంతో లబ్ధిదారుల్లో ఆనందం వెల్లివిరుస్తోందని పేర్కొన్నారు.అలాగే రెండో విడతలోనూ అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ తమ చిరకాల సొంతింటి కలను సాకారం చేసిన హుస్నాబాద్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బేగంపేట్ సర్పంచ్ ఎల విజయ,ఉపసర్పంచ్ మధుసూదన్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిలువేరి శ్రీనివాస్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి,లక్ష్మీనరసింహస్వామి ఆలయ మాజీ చైర్మన్ జెల్ల ప్రభాకర్,మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య,బేగంపేట్ గ్రామ శాఖ అధ్యక్షుడు అమరేందర్ రెడ్డి,తోటపెల్లి గ్రామ అధ్యక్షుడు ఐలేష్,ఐలేని మహేందర్ రెడ్డి, కత్తి రమేష్,నూనె రాజేందర్,కనకయ్య,అన్నాజీ చిన్న,నరేష్,రాజు తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావంపై రైతులు అప్రమత్తంగా ఉండాలి

- **ప్రవీణ్ కుమార్ వ్యవసాయ అధికారి**

**మద్దూరు, జూలై 17 (జనంసాక్షి):** మద్దూరు మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్ మద్దూరు మండలంలోని దమగన్‌పూర్ మరియు హనుమనాయక్ తండా గ్రామాలను సందర్శించి రైతులతో ప్రత్యక్షంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎల్‌నినో పరిస్థితుల కారణంగా ఏర్పడే వర్షాభావం, అధిక ఉష్ణోగ్రతలు మరియు పంటలపై పడే ప్రభావాల గురించి రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ, ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం అసమానంగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా వరి, పత్తి మరియు కంది పంటల సాగులో శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తే నష్టాలను గణనీయంగా తగ్గించుకోవచ్చని తెలిపారు. వరి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు నర్సరీలను నీటి వసతి ఉన్న ప్రాంతాల్లో మాత్రమే ఏర్పాటు చేయాలి. వర్షపాతం పరిస్థితులను బట్టి సరైన సమయంలో నాట్లు వేయాలి. పొలంలో అవసరానికి మించి నీటిని నిల్వ ఉంచకుండా, తడి--పొడి పద్ధతిని అనుసరించాలి. నేల పరీక్షల ఆధారంగా సమతుల్య ఎరువుల వినియోగం చేయాలి. తెగుళ్లు, పురుగుల ఉధృతి కనిపించిన వెంటనే వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు నివారణ చర్యలు చేపట్టాలి. అధిక ఉష్ణోగ్రతల సమయంలో పంటపై ఒత్తిడి తగ్గేలా తగిన నీటి యాజమాన్యాన్ని పాటించాలి. పత్తి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వర్షాల పరిస్థితులకు అనుగుణంగా సిఫార్సు చేసిన విత్తన రకాలను మాత్రమే ఉపయోగించాలి. సకాలంలో విత్తనం పూర్తి చేయాలి. మొక్కల మధ్య తగిన దూరం పాటించడం ద్వారా గాలి ప్రసరణ మెరుగుపడి తెగుళ్లను తగ్గించవచ్చు. తెల్లదోమ, పచ్చదోమ,



తామర పురుగులు మరియు గులాబీ రంగు కాయతొలుచు పురుగు ఉధృతిని ఎప్పటికప్పుడు గమనిస్తూ ఫెరోమోన్ ట్రాప్స్ ఏర్పాటు చేయాలి. సమగ్ర పురుగు నివారణ పద్ధతులను అనుసరించి అవసరమైనప్పుడు మాత్రమే పురుగుమందులను వినియోగించాలి. వర్షాభావ పరిస్థితుల్లో నేలలో తేమను నిల్వ ఉంచేందుకు కలుపు నియంత్రణ, అంతరకృషి చేపట్టాలి.

కంది (రెడ్‌గ్రామ్) పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వర్షాలు ప్రారంభమైన వెంటనే విత్తనాలు విత్తాలి. విత్తన శుద్ధి చేసి మాత్రమే విత్తనాలు వినియోగించాలి. నేలలో తేమను నిల్వ ఉంచే విధంగా సంరక్షణ చర్యలు చేపట్టాలి. ఈ గ్రామ సందర్శన సందర్భంగా రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని, ఎల్‌నినో పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అవసరమైన సాంకేతిక సలహాలు అందించారు. రైతులు కూడా వ్యవసాయ అధికారి సూచనలను ఆసక్తిగా విని, శాస్త్రీయ సాగు పద్ధతులను అనుసరిసా ్తమని తెలిపారు.

## పిడుగుపాటు ఘటనల్లో మృతి చెందిన 8 కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా విడుదల

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ రిజ్వాన్ బాషా షేక్



**గద్వాల నడిగడ్డ,జూలై 17(జనంసాక్షి);** జిల్లాలో పిడుగుపాటు ఘటనల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యుల బ్యాంకు ఖాతాల్లో రూ. 6 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా జమ చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పిడుగుపాటు ఘటనల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎక్స్‌గ్రేషియా సహాయాన్ని సంబంధిత లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా ఈనెల 13వ తేదీన ఎలక్ట్రానిక్ క్లియరెన్స్ సిస్టమ్ ద్వారా వారి ఖాతాలకు నేరుగా జమ చేసినట్లు తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, బాధితులకు తక్షణ ఆర్థిక ఉపశమనం కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం నిబంధనల మేరకు ఎక్స్‌గ్రేషియా సాయాన్ని విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా మల్దకల్ మండలం గార్లపాడు గ్రామానికి చెందిన బి. నవీన్ కుమార్, రాజోలి మండలం రాజోలి గ్రామానికి చెందిన కుర్వ వెంకటేష్, మల్దకల్ మండలం పవనపల్లి (హెచ్), పాల్వాయికి చెందిన కె. రాఘవేంద్ర, గద్వాల మండలం బాస్లచెరువు గ్రామానికి చెందిన గొల్ల శశిధర్, అలంపూర్ మండలం క్యాతూర్ గ్రామానికి చెందిన వేముల రాజు, ఇటిక్యాల మండలం పెద్దదిన్నె గ్రామానికి చెందిన పెద్ద నర్సింహులు, మల్దకల్ మండలానికి చెందిన కుమారి వడ్డె ఆదిలక్ష్మి, గద్వాల మండలం గుంటిపల్లి గ్రామానికి చెందిన బి. రాజుకు రూ.6.00 లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు.ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోయిన అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ నిబంధనల మేరకు సత్వర ఆర్థిక సహాయం అందించేందుకు జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని కలెక్టర్ తెలియజేశారు.

## ఘనంగా మాజీ మంత్రి పుట్టపాగ మహేంద్రనాథ్ వర్ధంతి



**నాగర్‌కర్నూల్, జూలై 17 (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జాతీయ ఉన్నత పాఠశాలలో మాజీ మంత్రి, జాతీయ విద్యా సంఘం వ్యవస్థాపకులు పుట్టపాగ మహేంద్రనాథ్ వర్ధంతిని మహేంద్ర నాథ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన సోమిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ, ఈ ప్రాంత మరో అంబేద్కర్ మహేంద్ర నాథ్ బడుగు బలహీన వర్గాలకు మరియు బీద అగ్రవర్ణాల వారికి వారి యొక్క అభ్యున్నతికి మరియు విద్య, ఉద్యోగ ఉపాధి కల్పించి నిరంతరం బీద ప్రజల సేవ చేసిన గొప్ప మహనీయుడు అని తెలిపారు. అలాగే ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో గల ఎస్సీ, బిసిలకు గైరాన్ భూములను పట్టాలుగా పంపిణీ చేసి వారికి ఉపాధి కల్పించిన గొప్ప దార్శనికుడు అని తెలిపారు. ప్రస్తుత రాజకీయాలు, రాజకీయ నాయకులు మహేంద్ర నాథ్ ఆదర్శాలను, ఆశయాలను అమలు పరచవలసిన అవసరం ఎంతో ఉందని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మహేంద్రనాథ్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి కొత్త పరశురాములు, 13వ వార్డు కౌన్సిలర్ కొత్త గంగాధర్, విద్య భాస్కర్, దళిత నాయకులు దేవరపాగా రామ్ చందర్, పాఠశాల ఉపాధ్యాయులు వహీద్ ఖాన్, మురళీధర్ రావు, మహేందర్ నాథ్ యువజన సంఘం సభ్యులు వై నరేష్, వంకేశ్వరం వెంకటస్వామి, వంకేశ్వరం పాల్గొన్నారు.

## వనపర్తి మండలంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సుడిగాలి పర్యటన

- 'సర్' ప్రక్రియ సామాజిక బాధ్యత.. అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా కృషి చేయాలి: నిరంజన్ రెడ్డి



**వనపర్తి రూరల్, జూలై 17, (జనంసాక్షి):** ఓటరు జాబితా సవరణ (సర్) ప్రక్రియను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించి, అర్హులైన ఓటర్ల పేర్లు తుది జాబితాలో ఉండేలా కృషి చేయాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం వనపర్తి మండలంలోని చందాపూర్, దత్తాయిపల్లి, శ్రీనివాసపూర్, చిన్నగుంటపల్లి తదితర గ్రామాల్లో ఆయన సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో కొనసాగుతున్న ఓటరు జాబితా సవరణ (సర్) ప్రక్రియను పరిశీలించి, బూత్ స్థాయి అధికారులతో (బీఎల్ఓలు), పార్టీ శ్రేణులతో మాట్లాడారు. ఓటర్ల నమోదు, మార్పులు, తొలగింపుల ప్రక్రియను పరిశీలిస్తూ, ఎలాంటి అర్హులైన ఓటరు జాబితా నుంచి తప్పిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ..., రాష్ట్రవ్యాప్తంగా సర్ ప్రక్రియ గడువు పొడిగింపునకు బీఆర్ఎస్ పార్టీ నిరంతరం కృషి చేసిందని పేర్కొన్నారు. గడువు పొడిగింపును సద్వినియోగం చేసుకుని, ప్రతి గ్రామంలో అర్హులైన ఓటర్లను గుర్తించి వారి పేర్లు తుది జాబితాలో నమోదు అయ్యేలా పార్టీ శ్రేణులు అప్రమత్తంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడం సామాజిక బాధ్యత అని ఆయన అన్నారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో మాణిక్యం, రఘువర్ధన్ రెడ్డి, ధర్మా నాయక్, మాధవ్ రెడ్డి, దేవర్ల నరసింహ, మహేశ్వర్ రెడ్డితో పాటు స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముందస్తు నేరాల నియంత్రణకు ఫింగర్ ప్రింట్ డివైస్‌తో తనిఖీలు



**నారాయణపేట జూలై 17(జనంసాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రంలో ముందస్తు నేరాల నియంత్రణలో భాగంగా దొంగతనాల నివారణనే లక్ష్యంగా, అనుమానిత వ్యక్తులను మరియు పాత నేరస్తులను గుర్తించడానికి బ్లూ కోర్ట్స్ పోలీసులు నరసింహ, సుధాకర్‌లు జిల్లా ఎస్పీ వినీత్ ఆదేశాల మేరకు శుక్రవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. నారాయణపేట బస్టాండ్ ,ప్రధాన చౌరస్తాలలో, బ్యాంకుల వద్ద నారాయణపేట పోలీసులు అకస్మికంగా ఫింగర్ ప్రింట్స్ డివైస్‌తో తనిఖీలు నిర్వహించారు. అనుమానా స్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను తగిన రీతిలో పరిశీలించి, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఫింగర్ ప్రింట్ డివైస్ తో వ్యక్తుల వేలిము ద్రలు సేకరించి క్రిమినల్ రికార్డులతో సరి పోల్చారు. పౌరులు ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ఎస్సై ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## నీటి సంపులో పడి తల్లి ఇద్దరు పిల్లలు మృతి



**వెల్దండ జులై 17 (జనంసాక్షి) :** నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలో ఇద్దరు పిల్లలను నీటి సంపులో పడేసి తల్లి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మండల పరిధిలోని పోతేపల్లి గ్రామానికి చెందిన ఎనుముల శిరీష (23), తమ ఇంటి ఆవరణలో ఉన్న సంపులో కుమార్తె మానశ్రీ (3) కుమారుడు వర్షిత్ (4 నెలలు) శుక్రవారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పిల్లలను సంపులో పడేసి ఆపై తాను దూకి ఆత్మహత్య చేసుకుంది. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ కొనసాగిస్తున్నారు. మృతికి గల కారణాలను పోలీసులు ఆరా తీస్తూ..కుటుంబ కలహాలతోనే ఈ ఘటన జరిగినట్టు అనుమానిస్తున్నారు.

## ట్రాఫిక్ సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించాలి

- సంగారెడ్డి ట్రాఫిక్ సమస్యలపై సమన్వయ సమావేశం
- జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్






**సంగారెడ్డి, జూలై 17 (జనంసాక్షి):** సంగారెడ్డి పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని సమర్థవంతంగా పరిష్కరించాలని జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... సంగారెడ్డి చౌరస్తా నుంచి ఓల్డ్ బస్ స్టాండ్ వరకు, బైపాస్ రోడ్డు, సాయిబాబా కమాన్, కల్వకుంట రోడ్డు తదితర ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉండే ప్రాంతాలను గుర్తించి, సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు.ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలు చేసి వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిని వెనక్కి తరలించడం లేదా ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించడం, ఆటోరిక్షాల కోసం ప్రత్యేక స్టాండ్లు ఏర్పాటు చేయడం, అవసరమైన చోట బొల్లార్డ్స్ ఏర్పాటు చేసి వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

పాదచారులకు ఫుట్‌పాత్‌లపై సురక్షితంగా నడిచే అవకాశం కల్పించేందుకు ఆక్రమణలను తొలగించాలని, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి సంగారెడ్డి ట్రాఫిక్ సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనిత, వైస్ చైర్మన్ షైక్ షఫీ, ఆర్డీఓ రాఘవేందర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఎంఆర్ఓ జయరాం, డీఎస్పీ సత్యయ్య గౌడ్, టౌన్, రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్, ఇతర పోలీసు, మున్సిపల్, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా కలిమిచర్ల గోపాల్



**ఉర్కొండ,జూలై 17, (జనంసాక్షి);** దసరా ఉత్సవాలను అందరి సహకారంతో విజయవంతం చేయడానికి నా వంతు కృషి చేస్తానని రాంరెడ్డి పల్లి మాజీ ఎంపీటీసీ దసరా ఉత్సవ కమిటీ చైర్మన్గా ఎన్నికైన కలిమిచర్ల గోపాల్ అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆలయ ట్రస్టు చైర్మన్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రెటరీ సర్వీసెస్ జూలూరు రమేష్ బాబు ఆధ్వర్యంలో ఆర్యవైశ్య కుటుంబ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో పలు అంశాలను చర్చించారు. దాదాపు 38 సంవత్సరాల క్రితం పట్టణంలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ ఆలయంతోపాటు ఆలయం ఆవరణలో ఉన్న ఫంక్షన్ హాల్ మరమ్మత్తు చేసుకుందామని పిలుపునిచ్చారు. దాదాపు 80 లక్షల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులను చేపడతామన్నారు. అందులో భాగంగా 2026 27 దసరా నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా కలిమిచర్ల గోపాల్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. సంవత్సరం పాటు ఆలయంలో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ కొండూరు గోవర్ధన్ మాట్లాడుతూ వైశ్యులంతా ఐక్యమత్యంతో మెలిగి ఆలయాన్ని అంగరంగ వైభవంగా తీర్చి ముందుకు సాగుదాం అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ వి 108ఎ గవర్నర్ కల్మిచర్ల రమేష్,మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గంధం ప్రసాద్, పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు వాస శేఖర్, కల్వ మనోహర్, శివాలయం శ్రీనివాస్, గంప శ్రీనివాస్, బచ్చు ఎల్లయ్య, శ్రీధర్, ముత్యాలు పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్య మహాసభ నాయకులు పాల్గొన్నారు.

## తపస్ ఉద్యమాలకు ఉపాధ్యాయులు చేయూత ఇవ్వాలి

- తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్



**మాగనూర్, (జనంసాక్షి):** తపస్ ఉద్యమాలకు ఉపాధ్యాయులు చేయూత ఇవ్వాలి. తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ మాగనూర్, కృష్ణ అనేక సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నా ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ అన్నారు. శుక్రవారం మాగనూర్ కృష్ణ మండలాలలో జరిగిన సభ్యత్వ అభియాన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సమస్యలపై అనేకసార్లు విన్నవించినా ప్రభుత్వం సందించకపోవడం వల్ల తపస్ ఉద్యమ కార్యాచరణ ప్రకటించి ముందుకు సాగుతున్నదని, ఇట్టి ఉద్యమాలకు ఉపాధ్యాయులంతా చేయూత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్మద, రాంమోహన్, మాగనూరు, కృష్ణ మండల అధ్యక్ష కార్యదర్శులు బాబురెడ్డి, సురేష్, రమేష్, మోహన్ నాయక్., ఉపాధ్యాయులు కిషోర్ కుమార్,రత్నమ్మ, దుబ్బన్న, సౌమ్య,కళావతి, రాఘవేంద్ర చారి, రామకృష్ణ, సరస్వతి, శ్రీనివాసులు, వెంకట్ రాములు,రాజిరెడ్డి, ప్రశాంతి, శశిరేఖ, నీరజ,స్వప్న, ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎఫ్ రేషన్ బియ్యం పట్టివేత




**మిడ్జిల్, జులై 17 (జనంసాక్షి):**మండలంలోని కొత్తపల్లి నుండి మల్లాపూర్ గ్రామానికి స్కూటీపై పిడిఎఫ్ రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న వ్యక్తిని పోలీస్ సిబ్బంది అప్పులకు తీసుకున్నారు గురువారం ఎస్‌హెచ్ఓ ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బంధి కొత్తపల్లి గ్రామ శివారులో బ్లూ కోల్ట్స్ విధులు నిర్వహిస్తుండగా, కొత్తపల్లి గ్రామం నుండి మల్లాపురం గ్రామానికి ఒక వ్యక్తి స్కూటీపై అక్రమంగా పీడీఎస్ (రేషన్) బియ్యాన్ని తరలిస్తున్నాడని విశ్వసనీయ సమాచారం అందింది.వెంటనే మల్లాపురం రహదారి వైపు వెళ్లగా, TS 31 J 0622 నంబరు గల స్కూటీని ఆపగా, అందులో ఉన్న వ్యక్తి స్కూటీని వదిలి పారిపోవడానికి ప్రయత్నించగా అతడిని అదుపులోకి తీసుకున్నారు.విచారణలో అతడు లెగిశెట్టి వెంకటేష్, తండ్రి కృష్ణయ్య, నివాసం గుడిగానిపల్లి గ్రామం, ఊర్కొండ మండలం అని తెలిపాడు. స్కూటీపై ఉన్న మూడు సంచులను పరిశీలించగా వాటిలో సుమారు ఒక క్వింటాల్ పీడీఎస్ (రేషన్) బియ్యం ఉన్నట్లు గుర్తించారు.విచారణలో నిందితుడు, కొత్తపల్లి గ్రామంలో తక్కువ ధరకు పీడీఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసి, మల్లాపురం గ్రామంలో అధిక ధరకు విక్రయించి అక్రమ లాభం పొందాలనే ఉద్దేశంతో తరలిస్తున్నట్లు అంగీకరించాడు.పోలీసులు సుమారు ఒక క్వింటాల్ పీడీఎస్ బియ్యం, మూడు సంచులు మరియు టీ 31 జీ 0622 నంబరు గల స్కూటీని స్వాధీనం చేసుకుని, నిందితుడిని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.

## తరగతి గది దాటిన 'చిన్నారుల' బాధ్యత!



**అమ్రాబాద్, జూలై 17 (జనంసాక్షి):** బడి ఈడు పిల్లలకు అక్షరాల ఓనమాలు దిద్దించాల్సిన బడిలోనే నిబంధనలు తుంగలో తొక్కారు. చిన్నారి విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయులు, వారిని ఫొటోగ్రాఫర్లుగా మార్చి వింత పోకడకు తెరలేపారు. పదర లోని స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ప్రీ ప్రైమరీ పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇన్‌చార్జి మండల విద్యాధికారి (ఎంఈఓ) రామ్‌రెడ్డి హాజరయ్యారు.

**నిబంధనలకు విరుద్ధంగా..** సాధారణంగా ఇలాంటి అధికారిక కార్యక్రమాలు జరుగుతున్నప్పుడు విద్యార్థులను తరగతి గదుల్లో కూర్చోబెట్టి విద్యాబోధన సాగించాల్సి ఉంటుంది. లేదా ప్రారంభోత్సవానికి వారిని సాక్షులుగా నిలబెట్టాలి. కానీ ఇక్కడ దానికి పూర్తిగా విరుద్ధంగా వ్యవహరించారు. కార్యక్రమానికి హాజరైన పెద్దలు, అధికారుల ఫొటోలు తీసే బాధ్యతను అక్కడి చిన్నారి విద్యార్థులకే అప్పగించారు. అమాయక విద్యార్థులు చేతుల్లో కెమెరాలు, ఫోన్లు పట్టుకుని ఫొటోలు తీస్తూ కనిపించడం అక్కడ ఉన్న వారిని ఆశ్చర్యానికి గురిచేసింది.

**చోద్యం చూసిన ఉపాధ్యాయ బృందం!** ఈ తతంగమంతా జరుగుతున్నా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు (హెచ్‌ఎం), ఇతర ఉపాధ్యాయులు కనీసం వారించకపోగా.. నిమ్మకు నీరెత్తినట్లు చోద్యం చూడటం గమనార్హం. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న అధికారులు ఉన్నప్పుడే ఇలాంటి సంఘటనలు జరగడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. విద్యార్థులకు చదువు చెప్పాల్సింది పోయి, ఇలాంటి పనులకు పురమాయించడం ఏంటని స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## శ్రీ జగన్నాథ రథయాత్రను విజయవంతం చేద్దాం

- మాజీ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి



**జడ్చర్ల, జూలై 17 (జనంసాక్షి):** జడ్చర్ల పట్టణంలో ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్న శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవంను ప్రజలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మాజీ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి కోరారు. శుక్రవారం రథయాత్రకు సంబంధించిన కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. శ్రీశ్రీ జగన్నాథ మందిరం, ఇస్కాన్ మహబూబ్ నగర్ వారి ఆధ్వర్యంలో, జడ్చర్ల ధార్మిక సంఘాల సహకారంతో జూలై 18 శనివారం రథయాత్రను ఘనంగా నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు కావేరమ్మపేటలోని చంద్రమౌళీశ్వర స్వామి దేవాలయం వద్ద ఈ యాత్ర ప్రారంభమవుతుంది. అక్కడి నుండి సిగ్నల్ గడ్డ, మార్కెట్ యార్డ్ 2వ గేట్, నేతాజీ చౌరస్తా, మీదుగా సాగి, రాత్రి 7 గంటలకు రామాలయం (రాజస్థాన్ ఫంక్షన్ హాల్) వద్ద రథయాత్ర ముగుస్తుంది. భక్తులకు భోజన ప్రసాద వితరణ ఉంటుందని, జగన్నాథ, బలభద్ర, సుభద్ర మహారాణి మరియు సుదర్శనుల దివ్య రథయాత్రలో భక్తులందరూ పెద్ద సంఖ్యలో తరలివచ్చి కర్పూర హారతి, పుష్పాలు, జలంతో స్వాగతించి జగన్నాథ స్వామి వారి దివ్య దర్శనం పొందాలని, రథాన్ని లాగి భగవంతుని కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.

## పెసర మినుములుపంటలు వేసుకోవాలి



**మల్దకల్,జులై 17(జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంఎల్కూరు గ్రామంలోని రైతు వేదికలో ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం మండల వ్యవసాయ అధికారి కే రాజశేఖర్ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ఎల్ నినో వలన కలిగే నష్టాలు గురించి రైతులకు వివరిస్తూ రైతులందరూ తక్కువ కాల పరిమితి,తక్కువ నీటిని ఉపయోగించే పంటలు పంటలు వేసుకోవాలని, ఎక్కువ మోతాదులో విత్తనాలను వాడాలని తెలిపినారు.పెసర మినుములు మొక్కజొన్న వేరుశనగ వంటి పంటలను వేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో సర్పంచ్ వినోద్ కుమార్,వ్యవసాయ విస్తరణ అధికారి సుజాత, రైతులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియను వేగవంతం చేయాలి: సర్పంచ్

**ఎర్రవల్లి, జూలై17(జనంసాక్షి):** స్వచ్ఛమైన ఓటరు జాబితా కోసం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతం చేయాలని ఎర్రవల్లి సర్పంచ్ అనిత కృష్ణసాగర్ కోరారు. గ్రామంలో బి ఎల్ ఓలతో కలిసి ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొని ఓటర్ల ఫారాలు నింపారు. అర్హులంతా నమోదు చేసుకోవాలని, డబుల్ ఓట్లు నమోదు చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సర్ ఫామ్స్ ఫిల్ చేయించుకునే వారు ఎవరైనా మన ఊరిలో మిగిలి ఉంటే బిఎల్ఓలు సుజాత&శారద నీ సంప్రదించండి. బిఎల్ఓసుజాత నెంబర్ 8309482179, బిఎల్ఓ శారద నెంబర్ 96186 24980. సర్ నిబంధన ప్రకారం భారతదేశంలో 2002కు ముందు తమ ఓటు ఎక్కడున్న, అందులో మీ జాబితాలో ఉన్న క్రమ సంఖ్య, పోలింగ్ స్టేషన్ నెంబర్, నియోజకవర్గ సంఖ్య ఉండాలి. ఒకవేళ మీకు లేకపోతే మీ నాన్న, అమ్మ, లేదా మీ తాత అవ్వల ఓటర్ జాబితా ఇవ్వాలి. మీ ఊరు వెళ్లలేని వారు... ఈసీఐ నెట్ అని ప్లేస్టోర్‌లో డౌన్లోడ్ చేసుకోండి అందులో భారతదేశం మొత్తం ఓటర్ జాబితా ఉంటుంది. క్షుణ్ణంగా వెతికి సర్ లో నమోదు అవ్వండనీ అనితకృష్ణసాగర్ కోరారు.

## ధన్వాడ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



**ధన్వాడ, జూలై 17 (జనంసాక్షి):** నారాయణపేట జిల్లా ధన్వాడ పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం జిల్లా ఎస్పీ వినీత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ రికార్డులు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, వారెంట్ల అమలును సమీక్షించి, కేసులను శాస్త్రీయ ఆధారాలతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు పారదర్శకంగా, వేగవంతంగా పోలీసు సేవలు అందించాలని, ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. గ్రామాల్లో బీట్ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు హిస్టరీ షీటర్లు, రౌడీ షీటర్లపై నిరంతర నిఘా ఉంచాలని, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ తనిఖీలో మరికల్ సీఐ భగవంత్ రెడ్డి, ఇంచార్జి ఎస్సై మహేశ్వరి, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ

- సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం
- ఖాళీగా ఉన్న వంట మహిళల పోస్టులను భర్తీ చేయాలి
- జిల్లా విద్యాధికారి విజయ కుమారి



**మిడ్జిల్, జులై 17(జనంసాక్షి):** కేజీబీవీ పాఠశాలను జిల్లా విద్యాధికారి ఆకస్మిక తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు, సిబ్బంది నిర్లక్ష్యం పై జిల్లా విద్యాధికారి విజయ కుమారి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం సాయంత్రం కేజీబీవీ నుండి 8వ తరగతి చదువుతున్న ఓ బాలిక సాయంత్రం సమయంలో కేజీబీవీ విద్యాలయం నుండి వెళ్లిపోయిన సంఘటనపై విచారణ చేశారు. సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే వసతి గృహంలో ఉండాల్సిన అమ్మాయి ఏలా బయటికి వెళ్లిపోయిందని ప్రశ్నించారు. బాలికలకు మీరు కల్పిస్తున్న రక్షణ ఎక్కడ అని అడిగారు విచారణ అనంతరం బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కేజీబీవీ లో ఖాళీగా ఉన్న వంట మహిళల పోస్టులను, డే వాచ్మెన్ పోస్టులను వెంటనే నియమించాలని. తహసిల్దార్ రాఘవేందర్ రెడ్డి, ఎంఈఓ సరస్వతికి ఆదేశించారు. వసతి గృహంలో బాత్రూంలను పరిశీలించారు.విద్యార్థుల హాజరు ఉపాధ్యాయుల పనితీరుపై విచారణ చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## వెంకటాపురం ఇండియన్ బ్యాంక్ శాఖలో మితిమీరిన దళారీ వ్యవస్థ

**కేటిదొడ్డి, జూలై 17(జనంసాక్షి):** మండలం వెంకటాపురం గ్రామంలోని ఇండియన్ బ్యాంక్ శాఖ పూర్తిగా దళారుల అడ్డాగా మారిపోయిందని, సామాన్య ప్రజలు, రైతులు తీవ్ర నరకయాతన అనుభవిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకుకు వచ్చే ఖాతాదారులతో అక్కడి సిబ్బంది అత్యంత నిర్లక్ష్యంగా, అహంకారపూరితంగా వ్యవహరిస్తూ కాలయాపన చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కనీస సేవల కోసం గంటల తరబడి లైన్లలో నిలబడే వృద్ధులు, రైతులను పట్టించుకోని సిబ్బంది.. దళారుల ద్వారా వచ్చే పనులను మాత్రం చకచకా పూర్తి చేస్తున్నారని సామాన్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి చిన్న పనికి, లోన్ల మంజూరుకు దళారులు చేరి భారీగా కమిషన్లు వసూలు చేస్తున్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. దళారుల ప్రమేయం లేనిదే సామాన్యుడికి ఇక్కడ పని జరగని పరిస్థితి నెలకొంది. ఈ ప్రాంత ప్రజలకు సేవ చేయాల్సిన ప్రభుత్వ రంగ బ్యాంకు, కొందరు అధికారుల అండదండలతో దళారీ వ్యవస్థకు కేరాఫ్ అడ్రస్‌గా మారడం దురదృష్టకరం. ఈ దోపిడీపై బ్యాంక్ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి విచారణ జరపాలని, అవినీతికి పాల్పడుతున్న సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని, దళారీ వ్యవస్థను పూర్తిగా నిర్మూలించి సామాన్య ఖాతాదారులకు న్యాయం చేయాలని ఖాతాదారులు డిమాండ్ చేస్తున్నారు.